TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY





మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 82 | గురువారం, ఏప్రిల్ 16, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

# తెలంగాణలో కొత్తగా 10 లోక్‌సభ స్థానాలు

**హైదరాబాద్ :** త్వరలో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దులు మారబోతున్నాయి. ప్రస్తుతం దేశంలో 543 సీట్లు ఉండగా వాటిని 850 కి పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే జరిగితే తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. 1. పెరగనున్న ఎంపీ సీట్ల సంఖ్యప్రస్తుతం తెలంగాణలో 17 లోక్‌సభ (ఎంపీ) స్థానాలు ఉన్నాయి. కొత్త విభజన తర్వాత ఈ సంఖ్య 26 లేదా 27కు పెరిగే అవకాశం ఉంది. అంటే అదనంగా మరో 9 నుండి 10 కొత్త నియోజకవర్గాలు ఏర్పడతాయి. 2. హైదరాబాద్ చుట్టుపక్కలే అధికంకొత్తగా వచ్చే ఎంపీ సీట్లలో 3 లేదా 4 కేవలం హైదరాబాద్, రంగారెడ్డి పరిసరాల్లోనే వచ్చే అవకాశం ఉంది. జనాభా ఎక్కువగా ఉన్న మల్కాజిగిరి, సికింద్రాబాద్, భువనగిరి వంటి చోట్ల విభజన జరిగి కొత్త సీట్లు పుట్టుకొస్తాయి. మల్కాజిగిరి నియోజకవర్గం ఇప్పటికే దేశంలోనే అత్యధిక ఓటర్లున్న ప్రాంతంగా రికార్డు సృష్టించింది, కాబట్టి దీనిని ఖచ్చితంగా విభజిస్తారు. 3. ఏ జిల్లాల్లో కొత్త సీట్లు రావచ్చు?2011 జనాభా లెక్కల ప్రకారం ఈ విభజన జరుగుతుంది. దీనివల్ల ఏయే ఉమ్మడి జిల్లాల్లో మార్పులు రావచ్చో ఇక్కడ తెలుసుకోండి.. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్: వీటిని విభజించి కొత్తగా 2 సీట్లు ఇచ్చే ఛాన్స్ ఉంది. ఉమ్మడి మెదక్: ప్రస్తుతం ఇక్కడ 2 సీట్లు ఉన్నాయి, కొత్తగా మరొకటి రావచ్చు. ఉమ్మడి మహబూబ్‌నగర్: ఇక్కడ కూడా మరో కొత్త సీటు వచ్చే అవకాశం ఉంది. ఖమ్మం, వరంగల్, నల్గొండ: ఈ జిల్లాలను సర్దుబాటు చేసి మరో 1 లేదా 2 సీట్లు పెంచవచ్చు. 4. ఎందుకు ఈ మార్పు? జనాభా పెరిగినప్పుడు, ప్రతి లక్షల మందికి ఒక ప్రతినిధి (ఎంపీ) ఉండాలనే నిబంధన ప్రకారం నియోజకవర్గాల పరిధిని మారుస్తారు. రంగారెడ్డి జిల్లా అప్పట్లో రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న జిల్లాగా ఉండటమే ఇక్కడ ఎక్కువ సీట్లు పెరగడానికి ప్రధాన కారణం. ఈ ప్రతిపాదనలపై తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. జనాభాను నియంత్రించి, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తమకు, ఈ జనాభా ఆధారిత సీట్ల పెంపు అన్యాయం చేస్తుందని అవి భావిస్తున్నాయి. ప్రధానంగా తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు



తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ దీనిని రాష్ట్ర ప్రయోజనాలపై దాడి అని అభివర్ణించగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇది దేశ సమాఖ్య వ్యవస్థ సమతుల్యతను దెబ్బతీస్తుందని దేశ ప్రధానికి లేఖ రాశారు. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరగడం వల్ల, భవిష్యత్తులో దేశ రాజకీయ నిర్ణయాధికారంలో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కబడుతుందనేది ప్రధాన ఆందోళన. మాజీ కేంద్ర మంత్రి చిదంబరం గణాంకాలతో వివరిస్తూ, ప్రస్తుత నియోజకవర్గాల మార్పు వల్ల దక్షిణాది రాష్ట్రాల వాటా 24.3% నుండి 20.7%కి పడిపోతుందని హెచ్చరించారు. ఇది ఒక దురుద్దేశపూరిత కుట్ర అని ఆయన విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ప్రధాన రాష్ట్రాల్లో సీట్ల మార్పులు ఈ విధంగా ఉండే అవకాశం ఉంది:తమిళనాడు ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలను కలిగి ఉంది. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన కేవలం 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరిగి ఉంటే, దానికి 49 స్థానాలు లభించి ఉండేవి. కానీ, అన్ని రాష్ట్రాల వాటాలను దామాషా పద్ధతిలో 50% మేర పెంచాలన్న భారత ప్రభుత్వ సూత్రం ప్రకారం, ఇప్పుడు దానికి 59 స్థానాలు లభిస్తాయి.

## నియోజకవర్గాల పునర్విభజన బిల్లును

# వ్యతిరేకిస్తున్నాం




**న్యూ ఢిల్లీ :** డీలిమిటేషన్ బిల్లుకు సంబంధించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశా రు. రాజకీయ లబ్ధి కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేమంతా అనుకూలం. కానీ వారు దాన్ని తీసుకువచ్చిన విధానం పట్ల మాకు అభ్యంతరాలున్నాయి. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితం. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణిచివేయడానికే ప్రభుత్వం ఇలా చేస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మద్దతు ఇవ్వాలని మేమంతా నిర్ణయించాం. 2010 నుంచి 2023 వరకు రాజ్యాంగ సవరణకు అంగీకరించాం. పాత సవరణలనే అమలు చేయాలని కోరుతున్నాం. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) విషయంలో వారు(ప్రభుత్వం) కొన్ని గిమ్మిక్కులు చేస్తోంది. పార్టీలన్నీ ఏకతాటిపై నిలిచి పార్లమెంటులో ఐక్యంగా పోరాడాలి. మేం ఈ బిల్లును వ్యతిరేకిస్తాం, కానీ మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు. ఈ బిల్లులో వారు పొందుపరిచిన విధానం చూస్తే కనీసం జనాభా లెక్కల ప్రక్రియను కూడా పూర్తి చేయకుండానే డీలిమిటేషన్ అంశాన్ని చేర్చారు. రాజ్యాంగ అధికారాలన్నిటినీ కార్యనిర్వాహక వ్యవస్థ తన గుప్పిట్లోకి తీసుకుంటోంది. ప్రధానంగా వ్యవస్థలు, పార్లమెంటు చేతుల్లో ఉండాల్సిన అధికారాన్ని ఎప్పుడైనా డీలిమిటేషన్ మార్చుకునే వీలుగా వారు తమ చేతుల్లోకి తీసుకున్నారు. అసోం, జమ్మూకశ్మీర్‌లో వారు ఇప్పటికే మమ్మల్ని మోసం చేశారు."

# మహిళా బిల్లుకు బీఆర్ఎస్ 'జై'

## నియోజకవర్గాల విభజనపై వెయిట్ అండ్ సీ!

**హైదరాబాద్ :** మహిళా రిజర్వేషన్ల బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలపాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నిర్ణయించింది. మంగళవారం ఎర్రవల్లి నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్‌తో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావులు భేటీ అయ్యారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న బిల్లులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. మహిళా రిజర్వేషన్ల అమలు ఇప్పటికే చాలా ఆలస్యమైందని, అందుకే రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు ఈ బిల్లుకు పూర్తి మద్దతు ఇవ్వాలని కేసీఆర్ స్పష్టం చేశారు. గతంలోనే తెలంగాణ అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్లకు మద్దతుగా తీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.అయితే, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో మాత్రం భారాస ఆచితూచి అడుగువేయాలని నిర్ణయించుకుంది. జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనే ఆందోళన పార్టీ నేతల్లో వ్యక్తమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న లోక్‌సభ స్థానాల్లో దక్షిణాది వాటా 24 శాతంగా ఉంది. కొత్త విభజన వల్ల ఈ శాతం తగ్గితే ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం పెరుగుతుందని, ఇది అభివృద్ధి చెందుతున్న దక్షిణాది రాష్ట్రాలకు నష్టదాయకమని చర్చించారు.అన్ని రాష్ట్రాల్లో ప్రస్తుతమున్న నిష్పత్తి దెబ్బతినకుండా, సీట్ల సంఖ్యను పెంచితే బాగుంటుందని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, కేంద్రం ప్రవేశపెట్టే బిల్లులో ఎలాంటి నిబంధనలు ఉంటాయో తెలియకుండా ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం సరికాదని బీఆర్ఎస్ భావిస్తోంది. పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత, అందులోని అంశాలను



క్షుణ్ణంగా పరిశీలించి, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా ఉంటేనే మద్దతు ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ కీలక భేటీలో కేవలం పార్లమెంటు అంశాలే కాకుండా.. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న బహిరంగ సభ, అలాగే ఏప్రిల్ 27న జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కూడా కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. లోక్‌సభలో ప్రాతినిధ్యం లేకపోయినా, రాజ్యసభలో ఉన్న ముగ్గురు ఎంపీల ద్వారా పార్టీ గళాన్ని బలంగా వినిపించాలని వ్యూహం రచించారు.

## ఏపీలో ఘోర ప్రమాదం

**- ఇంట్లో పేలిన డిటోనేటర్లు అక్కడికక్కడే ఐదుగురు మృతి**



**శ్రీ సత్యసాయి జిల్లా:** ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాదం సంభవించింది. కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో పేలుడు భయంకరమైన విధ్వంసాన్ని సృష్టించింది. భూమి కంపించినట్లు, ఆకాశం విరిగిపడినట్లు భారీ శబ్దంతో ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు పేలాయి. దీంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా అరుపులు, కేకలతో భీతావహ దృశ్యాలతో దద్దరిల్లింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఐదుగురు ప్రాణాలు విడిచారు. 20 మంది తీవ్రంగా గాయాలపాలయ్యారు. డిటోనేటర్ల పేలుడు తీవ్రతకు ఇంటి గోడలు పగిలిపోయాయి. చుట్టుపక్కల నివాసాలు సైతం దెబ్బతిన్నాయి. ఆ ఇంట్లో ఉన్న వారు ఏం జరిగింతో తెలుసుకునేలోపే ప్రాణాలు విడిచారు.

## 24ఏళ్లలో మోదీపై ఒక్క

# అవినీతి మచ్చ లేదు



**బంగాల్:** బంగాల్‌లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తృణమూల్ కాంగ్రెస్? దోచుకున్న ప్రతి పైసాను వడ్డీతో సహా తిరిగి వసూలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. 24 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలో ఉన్నప్పటికీ, ఆయనపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉత్తర బంగాల్?లోని జల్పాయ్‌గుడి జిల్లా రాజ్‌గంజ్‌లోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. "ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికారం నుంచి వైదొలగడం ఖాయం. ఆ ప్రక్రియను ప్రారంభించే బాధ్యత ఇక్కడ నుంచే ప్రారంభమవుతుంది. ప్రధాని మోదీ గుజరా త్‌లో 12 ఏళ్లు పాలించారు. కేంద్రంలో మరో 12 ఏళ్లుగా నాయకత్వం వహిస్తున్నారు. అయి నా సరే ఒక్క రూపాయి అవినీతి ఆరోపణ కూ డా ఎదుర్కోలేదు. బంగాల్‌లో బీజేపీని అధికార ంలోకి తీసుకురండి. టీఎంసీ నాయకులు ప్రజల చి దొంగలించిన ప్రతి పైసాను, వడ్డీ తో సహా మేం తిరిగి రాబడతాం" అని అమిత్ షా తెలిపారు.

## ఈ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ

# తీసుకోవాలి



**న్యూ ఢిల్లీ :** ప్రజలందరూ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవాలని కోరారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. నీటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం నుంచి ఫిట్‌నెస్, సేవ వరకు 9 ప్రతిజ్ఞలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన కర్ణాటక, భారత్?ను సాకారం కోసం 9 పనులు చేయాలన్నారు. కర్ణాటక మాండ్య జిల్లాలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ, ఆదిచుంచనగిరి మఠంలో గురు భైరవైఖ్య మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, ఈ మేరకు 9 ప్రతిజ్ఞలు పాటించాలని చెప్పారుమాతృమూర్తి పేరిట మొక్క నాటాలని మోదీ పిలుపు ఈ సందర్భంగా మాట్లాడిన మోదీ, మొదటి వాగ్దానంగా జల సంరక్షణను ప్రస్తావించారు. తర్వాత ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటాలని సూచించిన ప్రధాని, అందులో ఒకటి తమ మాతృమూర్తి పేరిట నాటాలని కోరారు. బహిరంగ, మతపరమైన ప్రాంతాల్లో పరిశుభ్రత, స్థానిక ఉత్పత్తుల కొనుగోలు, స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడ ం, చిరుధాన్యాలు తినడం, నూనె వాడకాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన భోజనం చేయడం వంటి ప్రతిజ్ఞలు చేయాలని సూచిం చారు. యోగా, శారీరక దారుఢ్యం, ప్రకృతికి సేవ చేయడం వంటి అంశాలను కూడా ప్రస్తా వించారు. "శ్రీ కాల భైరవ ఆలయాన్ని సందర్శిం చి పూజలు చేయడం, శ్రీ గురు భైరవైక్య ఆలయాన్ని ప్రారంభించడం నా మనసులో ఎప్పటికీ నిలిచిపోతాయి. మీ అందరి మధ్యకు వచ్చే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా హృదయం ప్రస్తుతం ఎన్నో భావోద్వేగాలతో నిండిపోయింది. వాటిని మాటల్లో వర్ణించడం కష్టం. భారతదేశం వేల సంవత్సరాలుగా వర్ధిల్లుతున్న ఒక సజీవ నాగరికత. ప్రపంచంలోని అతి తక్కువ దేశాలకు మాత్రమే ఇంత సుదీర్ఘ కాలం పాటు నిలిచి ఉండే సంప్రదాయాలు ఉన్నాయి. ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం సంప్రదాయ నిరంతరతకు ప్రతీక. దాదాపు 2,000 సంవత్సరాల చరిత్ర ఈ మఠానికి ఉంది. మన సమాజంలో కేవలం ఆధ్యాత్మిక మార్గదర్శకత్వానికే పరిమితం కాని మహనీయులు పుడుతూనే ఉన్నారు. వారు ప్రజల మధ్యే జీవించారు. వారు ప్రజల సుఖదుఃఖాలను అర్థం చేసుకున్నారు.

## డీలిమిటేషన్‌తో అన్యాయం చేస్తే పెను

# ఉద్యమం తప్పదు




**హైదరాబాద్, ఏప్రిల్ 15:** నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియగానో లేక చట్ట సవరణగానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన స్టాండ్‌కే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. 'ఢిల్లీ పాలకులు మా మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం' సోషల్ మీడియా ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

# భగ్గుమంటున్న భానుడు

## హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..!



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతు న్నాయి. మధ్యాహ్నమైతే చాలు భానుడు భగ్గుమం టున్నాడు. దాంతో వాతావరణ కేంద్రం హైదరాబాద్ సహా పలు జిల్లా లకు ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది. ఆరెంజ్ అలర్ట్ జారీచేయబడిన జిల్లాల్లో ఉమ్మడి ఆదిలా బాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవాళ ఉష్ణోగ్రత లు 43 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరిం చింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇవాళ నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీచేసింది.

# జయ్యారం పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం






**నమస్తే భారత్:-చిన్నగూడూర్**
పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జయ్యారంలో విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఉష శ్రీ అన్నారు . ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ట్రాఫిక్ సిగ్నల్స్, సైన్ బోర్డులు, డివైడర్లు, జంక్షన్‌లు, జీబ్రా క్రాసింగ్ వంటి నమూనాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించారు. రోడ్డు మీద సాధారణంగా జరిగే ప్రమాదాల గురించి వివరించి, వాటిని ఎలా నివారించుకోవాలో ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల జరిగే ప్రమాదాలను ఉదాహరణలతో వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఉష శ్రీ మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై సరైన అవగాహన లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను తెలుసుకుని వాటిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, ఫిరోజ్ ఖాన్, రమాదేవి, బి. శ్రీనివాస్, కె. శ్రీనివాస్, స్వామినాథ్, బాబు కృష్ణ, మనోజ్ఞ, మంజుల, పాల్గొన్నారు. విద్యార్థి సాయి తేజ ట్రాఫిక్ కానిస్టేబుల్ పాత్రను పోషిస్తూ వాహనాల నియంత్రణలో పాల్గొనడం విశేషంగా నిలిచింది.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలు



**నమస్తే భారత్, ,15=4=2026=నారాయణపేట జిల్లాదమక్తల్**
స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం నాడు స్వామివారి జన్మదిన వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయము ఆరు గంటలకు స్వామివారికి ధ్వజహారణ 9 గంటలకు అభిషేకము దృజహారణ కార్యక్రమము నిర్వహించన అనంతరము గురు స్వామి అశోక్ గౌడు ఆధ్వర్యంలో విష్ణుపూజ వందలాది మంది భక్తుల సమక్షంలో ఎంతో నిష్ట నియమాలతో నిర్వహించారు ఈ సందర్భంగా వారి అభిషేక కార్యక్రమాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్ వారి సతీమణి పి ధనలక్ష్మి దంపతుల చే నిర్వహించారు ప్రత్యేక బృందం వారు నిర్వహించన భజన భక్తి కీర్తనలు ఎంతో భక్తులను ఆలరించాయి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ చైర్మన్ మానస కౌన్సిలర్లు వెంకటేష్ ఆప్షన్స్ సభ్యుడు వనంపల్లి లక్ష్మన్న నాగరాజ్ అమరేందర్ రెడ్డి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బి.చంద్రకాంత్ గౌడ్ గురు స్వాములు అనిల్ కుమార్, శ్రీధర్ గౌడ్, నీలా గౌడు, భీమేష్, లక్ష్మణ్ గౌడ్ రాయప్ప,అశోక్ కుమార్ గౌడ్ ,బాలప్ప, డి.నర్సింహా రెడ్డి, తాళంపల్లి రమేష్, జయనందు వెంకట్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రంజిత్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు

# లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ ఆధ్వర్యంలో మహా భోగ్ భండార్ సప్త భవానీ కార్యక్రమం

**లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ కుమార్**






**నమస్తే భారత్ :-మరిపెడ**
భావసంగ్ మహారాజా మరియు మ్యారమా భవానీ క్షేత్ర మాకుల జాతర మాజీదేవ్ జాతర మజీర్ హాట్ సందర్భముగా లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ అధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా లంబాడీల ఐక్య వేదిక కార్యాలయం మరిపెడ బంగ్లా లో జాతి సాధువులు సంతులు బావ లు భగత్ ల చేతుల మీదుగా మహా భోగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలాగే ఐ ర్ టి స్ రిటైర్డ్ అధికారి కస్నా నాయక్ ముఖ్య అతిథిగా జాతి ఆరు గురు గురువులు సప్త భవానీ మాతల చిత్ర పటాల ప్రదర్శన లో భాగముగా వారికి పూల మాలల అలంకరణ చేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో లైవ్ అడ్వకేట్ విభాగ కార్యదర్శి హరి నాయక్,బీజేపీ జిల్లా నాయకులు సుధాకర్ నాయక్, లాంబాడీల ఐక్య బావోజీ ల సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సీతారామ్ బానోతు,లంబాడీల ఐక్య వేదిక డోర్నకల్ నియోజక వర్గ ఇంచార్జీ బానోతు ప్రవీణ్ నాయక్, బావోజీ ల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రాజు నాయక్ ఆంగోత్, ఖమ్మం జిల్లా బావోజీ ల సంఘ్ అధ్యక్షులు బాలు నాయక్ బోడ, డోర్నకల్ నియోజక వర్గ బావోజీ ల సంఘ్ అధ్యక్షులు వస్య నాయక్, మహబూబాబాద్ నియోజకవర్గం రంజా హర్యావత్, లంబాడీల ఐక్య వేదిక జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు బాసు నాయక్, సేవాలాల్ సేన నియోజక ఇంచార్జీ నరేష్ నాయక్, బహుజన్ సమాజ్ పార్టీ మరిపెడ మండల కార్యదర్శి మోహన్ నాయక్ గూగులోత్,మరిపెడ మండల లంబాడీల ఐక్య వేదిక అధ్యక్షులు దేవేందర్ నాయక్, జనరల్ సెక్రటరీ దేవేందర్ నాయక్,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి భూక్యా గోపి నాయక్, మరిపెడ మండల లైవ్ కార్యదర్శి రాజేష్ నాయక్, లంబాడీల ఐక్య ఉద్యోగ విభాగ నాయకులు దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్యమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి: బండారి రమేష్





**నమస్తే భారత్ షాద్‌నగర్, ఏప్రిల్ 15**:నిరుపేదల ఆరోగ్య పరిరక్షణే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నిజమైన నివాళి అని విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర--తెలంగాణ క్షేత్ర సేవా ప్రముఖ్ బండారి రమేష్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, షాద్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో విశ్వహిందూ పరిషత్ సేవా విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరానికి హాజరైన నిరుపేదలకు ప్రముఖ వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు బండారి రమేష్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మఠమందిర ప్రాంత సహ ప్రముఖ్ మఠం రాజయ్య, భాగ్యవతి, జిల్లా సేవా ప్రముఖ్ వెంపటి నాగేశ్వర్, పట్టణ అధ్యక్షుడు రంగయ్య తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో డా. శివానంద్, డా. కార్తికేయ, డా.మల్లిక, డా. బుచ్చయ్య, డా.వెంకటేష్, డా. తిరుపతి, డా. ఆంజనేయులు, డా. పద్మనాభం తదితరులు సేవలందించారు.

# డి.హెచ్.పి.ఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**నమస్తే భారత్ :-మరిపెడ** దళిత హక్కుల పోరాట సమితి (డి.హెచ్.పి.ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న తెలంగాణ రాష్ట్ర మహాసభలు 2026 ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్‌లోని పోచమ్మ మైదానంలో ఉన్న అబ్బాస్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని కార్గిల్ సెంటర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ , డి.హెచ్.పి.ఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళితులు ఇంకా అనేక రకాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్యాయాలకు గురవుతున్నారని తెలిపారు. భూహక్కులు, విద్య, ఉపాధి, గృహవసతి, భద్రత, గౌరవప్రదమైన జీవనం వంటి మౌలిక హక్కులు పూర్తిగా అమలు కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దళితులపై జరుగుతున్న దాడులు, వివక్ష, అణచివేతలను అరికట్టేందుకు కఠిన చట్టాల అమలు చేయాలని, రాజ్యాంగ హామీలను పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత యువతను చైతన్యపరచి, సంఘటిత శక్తిగా మార్చడం ద్వారా సామాజిక న్యాయం సాధించడమే ఈ రాష్ట్ర మహాసభల ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా దళితులు, యువత, కార్మికులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్, గణేష్, రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా తుగ్గలి నాగేంద్ర

**తుగ్గలి ఏప్రిల్ 15 (నమస్తే భరత్):-(రిపోర్టర్ చిప్పగిరి రాము):-**
పత్తికొండ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ టీడీపీ నాయకుడు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మరోసారి తెలుగుదేశం పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టారు. ఆయనను తిరిగి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడం ద్వారా, ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించింది. గతంలో కూడా రాష్ట్ర స్థాయి పలు పదవుల్లో పనిచేసిన నాగేంద్ర, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ వస్తున్నారు. పార్టీకి విశేష సేవలు



తుగ్గలి నాగేంద్రకు మూడు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉంది. టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, జిల్లా కార్యదర్శి, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వంటి పలు కీలక పదవులు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదలకు సేవలు, సామాజిక కార్యక్రమాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారు. శ్రేణుల్లో ఉత్సాహంమరోసారి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులవడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు,“పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను” అని తెలిపారు. ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్, జిల్లా టిడిపి సీనియర్ నాయకుల సూచనలు సలహాతో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. మొత్తంగా, తుగ్గలి నాగేంద్రకు మరోసారి లభించిన ఈ బాధ్యత టీడీపీలో ఆయనకు ఉన్న ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేస్తోంది.

# తట్టుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**కురవి ఏప్రిల్ 15 (నమస్తే భారత్) :**




బుధవారం తట్టుపల్లి గ్రామానికి చెందిన గుండగాని ధశరద్ వారి సతీమని అనుషా మరియు బుక్క రాజు భాస్కర్ అధికార కాంగ్రెస్ పార్టీని వీడి, తట్టుపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి పోతుగంటి వెంకన్న మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మట్ట చిన్న సైదులు సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ నేను గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఎన్నో కష్టనష్టాలను భరించుకుంటూ పార్టీకి ఎన్నో సేవలను నా శక్తికి మించి చేశాను, కానీ నన్ను కాంగ్రెస్ పార్టీ మరియు ఆ పార్టీ నాయకులు నన్ను, నా సేవలను గుర్తించక పోగా, నాకు ఏ విషయంలోనూ తోడుగా నిలబడక పోవడంతో,
ఉద్యమ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ గారి సంక్షేమ పథకాలు వాటిని అమలు చేసిన తీరు మరియు పార్టీ కార్యకర్తలకు ఎంతో గుర్తింపునీ ఇస్తూ వారి యొక్క కష్టసుఖాల్లో భాగమవుతున్నటువంటి పార్టీకి నేను ఆకర్షితుడినై బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. నేను ఇప్పటి నుండి నా సేవలను బిఆర్ఎస్ పార్టీకి అందిస్తూ,పార్టీ అభివృద్ధికి తోడుగా నిలబడుతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పోరెడ్డి రామిరెడ్డి, ఉప సర్పంచ్ ఎస్కే మాజీద్,6వ వార్డు సభ్యులు కొత్త ప్రభాకర్ గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు అంతటి సురేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పోతుగంటి సైదులు, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు గాలి చిన్న సైదులు, జర్నలిస్టు కొప్పుల శ్రీను, సీనియర్ నాయకులు అంతటి జానీ, యాసారపు మురళి, దీకొండ రవీందర్, గట్ల జగన్, హిమామల్లి, భరతపురపు రమేష్, జిన్న రాజు, వంగాల వెంకటరమణ,గట్ల సురేష్ , గద్దం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష.. అధికారులకు సీఎం కీలక ఆదేశాలు

**అమరావతి, ఏప్రిల్ 15 :** ఏపీలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (బుధవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలవరం, వెలిగొండ, హంద్రీ నీవా సుజల స్రవంతి, పోలవరం - నలమల్ల సాగర్ లింక్, చింతలపూడి ఎత్తిపోతల, వరికపూడిశెల, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులను సీఎం సమీక్షించారు. రాష్ట్రంలో భూగర్భజలాల పెంపు, జలధార, జల హారతి కార్యక్రమాల గురించి ఈ సమీక్షలో అధికారులతో చర్చించారు. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ట్విన్ టన్నెల్స్ లైనింగ్ పనులు 77 , అప్రోచ్ చానల్ ఎర్త్ వర్క్ పనులు 98 శాతం, హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ పనులు 71 శాతం, ఇరిగేషన్ టన్నెల్ లైనింగ్ 76 శాతం పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. కేఎల్ బండ్ ఎర్త్ వర్క్, ఎంబార్క్‌మెంట్ పనులు ఈ ఏడాది జూన్ కల్లా



పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. ఆర్ అండ్ ఆర్‌కి సంబంధించి 49 కాలనీలు ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి, మరో 20 కాలనీలు 2027 ఏప్రిల్ కల్లా పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. మొదటి దశలో మొత్తం 38,060 నిర్వాసిత కుటుంబాలకు, ఇప్పటివరకు 16,763 కుటుంబాలను తరలించినట్లు చెప్పుకొచ్చారు. ఈ ఏడాది ఆగస్ట్ నాటికి 8,518 కుటుంబాలు, 2027 ఏప్రిల్‌కు 12,779 కుటుంబాలు తరలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.27,089 కోట్లు వ్యయం అయినట్లు వెల్లడించారు. మరో రూ.5,108 కోట్లతో సివిల్, ఆర్ అండ్ ఆర్ పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. వెలిగొండ స్టేజ్-1కు పనులు 74 శాతం, టన్నెల్ 2 బెంచింగ్ 94 శాతం, లైనింగ్ 66 శాతం, ఫీడర్ కెనాల్ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ 84 శాతం, లైనింగ్ 8 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. పురోగతిలో తీగలేరు కెనాల్ హెడ్ రెగ్యులేటర్ గేట్లు, ఈస్ట్రన్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్, డైవర్షన్ రోడ్ పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం వెలిగొండ పనులు జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి రూ.2,042 కోట్లు వ్యయం కానుందని అంచనా వేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# కదిరి ప్రమాద ఘటనపై స్పందించిన హోం మంత్రి

**అమరావతి, ఏప్రిల్ 15:** శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు పేలిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో నలుగురు మరణించగా.. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనపై రాష్ట్ర హోం మంత్రి అనిత స్పందించారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్లో మాట్లాడి.. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో



నలుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమని హోం మంత్రి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయాలైన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వెంటనే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు.

# జగన్.. మావిగన్ అంటూ.. అమరావతిని అపహాస్యం చేశారు

**విజయవాడ, ఏప్రిల్ 15 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ( తెలుగుదేశం పార్టీ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మావిగన్ అంటూ అమరావతిని అపహాస్యం చేశారని ధ్వజమెత్తారు. అమరావతిని అవమానించేలా జగన్ తీరు ఉందని ఆగ్రహించారు. జగన్ తానా అంటే తందానా అని చెప్పుకునే నాయకులు రెడీ అయ్యారని విమర్శించారు. ముత్యాల ముగ్గు చిత్రంలో రావుగోపాలరావు జగన్ అయితే... అతని చుట్టూ చిడతలు వాయించే వారు కూడా ఉన్నారని ఎద్దేవా చేశారు. కార్పొరేటర్‌గా కూడా గెలవలేని ఓ నాయకుడు తమ మీద విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీలోని ఓ నేత తండ్రి.. టీడీపీ గురించి ఎంత గొప్పగా చెప్పారో ముందు తెలుసుకోవాలని హితవు పలికారు. అమరావతి రాజధాని గురించి ఒక్కసారి ఆయన.. తన తండ్రి మాటలు వినాలని సూచించారు. ఏపీ రాజధాని అమరావతి కావడం ద్వారా విజయవాడ, గుంటూరు అభివృద్ధి చెందుతాయని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. తిరువూరును అభివృద్ధి



చేస్తున్నాం. అలాగే, తిరువూరు వివాదంపై ఎంపీ కేశినేని శివనాథ్ స్పందించారు. తిరువూరు అభివృద్ధి తమ హయాంలోనే జరుగుతుందని తెలిపారు. వందల కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. త్వరలోనే అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. తాను ఓ వ్యక్తి వద్ద డబ్బులు తీసుకున్నట్లు కొంతమంది ఆరోపణలు చేశారని.. తనకు ఇక్కడ ఎవరితో ఆర్థిక పరమైన లెక్కలు లేవని స్పష్టం చేశారు. దేవదత్ అనే వ్యక్తి తిరువూరు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారని ప్రస్తావించారు. తిరువూరు ప్రజలకు సేవ చేసేందుకు ఆయన సొంత డబ్బు ఖర్చు పెట్టారని అన్నారు. తనకు ఎలాంటి డబ్బులు ఆ వ్యక్తి ఇవ్వలేదని... ఇంకెవరికైనా ఇచ్చారేమో పరిశీలించాలని సూచించారు.

# టీడీపీ కమిటీల ప్రకటన వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ నియామకం

**అమరావతి, ఏప్రిల్ 15 :** పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏపీ మంత్రి నారా లోకేశ్‌ని నియమించింది. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సీనియర్లకు గౌరవం, కొత్తవారికి అవకాశాలు, సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు చేశామని వెల్లడించారు. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం ఆధారంగా పదవులను ఇవ్వడం జరిగిందన్నారు. పొలిట్ బ్యూరోలో అనూహ్య మార్పులు. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం చేస్తామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. పొలిట్ బ్యూరోలో అనూహ్య మార్పులు, ప్రతి కమిటీలోనూ కొత్త వారిని నియమించినట్లు వివరించారు. 29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీలను నియమించినట్లు చెప్పుకొచ్చారు. జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-7, రాష్ట్ర ఉపాధ్యక్షులు-16, రాష్ట్ర అధికార ప్రతినిధులు-14, రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్ల-10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు-59,



రాష్ట్ర కార్యదర్శులు-77, నాలెడ్జి కమిటీ, హెచ్ఆర్డీ కమిటీల్లో ఒక్కొక్కరి చొప్పున నియమించినట్లు వెల్లడించారు. కష్టపడిన వారికి, విధేయులకు పెద్దపీట. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై ఏపీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కసరత్తు చేశారని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. గతానికి భిన్నంగా పార్టీ కమిటీల కూర్పును సీఎం కొత్త పుంతలు తొక్కించారని వ్యాఖ్యానించారు. గత కొంతకాలంగా చెబుతున్నట్లే టీడీపీ బలోపేతానికి కష్టపడిన వారికి, విధేయులకు పెద్దపీట వేశామని పేర్కొన్నారు. ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్‌చార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌చార్జి గుత్తికొండ ధనుంజయ్ చోటు దక్కించుకున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ. 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం కల్పించామని పేర్కొన్నారు. అన్ని కోణాల్లో విశ్లేషించి కమిటీల కూర్పు.. జనాభా దామాషా పద్ధతిన, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పు చేసినట్లు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. 185 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 122 మంది బడుగులకు టీడీపీ హై కమాండ్ స్థానం కల్పించిందని తెలిపారు. బీసీ-77, ఎస్సీ-25, ఎస్టీ-7, మైనార్టీ-13 మందికి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించినట్లు వివరించారు. బీసీలకు 40 శాతం, ఎస్సీలకు 25 శాతం, ఎస్టీలకు 3.8 శాతం, మైనార్టీలకు 7 శాతం చొప్పున కమిటీలో టీడీపీ అధినాయకత్వం స్థానం కల్పించిందని అన్నారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాల్లో విశ్లేషించి కమిటీల కూర్పు చేశామని తెలిపారు. పార్టీకి యువ నాయకత్వం అందుబాటులోకి వచ్చేలా నియమకాలు చేపట్టామని అన్నారు. నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ, 33 శాతం మహిళా రిజర్వేషన్లను దృష్టిలో పెట్టుకొని కసరత్తు చేశామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు పెద్దపీట వేస్తూ కమిటీల చేశామని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# వైఎస్సార్సీపీ నాయకుడి కీచకపర్వం - వివాహిత నగ్న ఫొటోలు తీసి రూ.21 లక్షలు వసూలు

**అమరావతి, ఏప్రిల్ 15 :** అప్పు తీర్చమని అడిగిన వివాహితను నమ్మకంగా పిలిచి అకృత్యానికి పాల్పడ్డాడు, అంతేకాదు ఆమె నగ్న చిత్రాలు తీసి కాపురంలో చిచ్చుపెడతానని బెదిరింపులకు పాల్పడి లక్షలాది రూపాయలు దోచుకున్నాడు. భర్త ప్రాణాలు తీస్తానని భయపెట్టిన అతడి వేధింపులు భరించ లేని ఆ ఇల్లాలు నరకం చూసింది. చివరికి తన గోడు భర్తతో వెళ్లబోసుకుంది. అతడి సహకారంతోనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ అనుచరుడైన వైఎస్సార్సీపీ నాయకుడు ముద్దు బాలవెంకటేశ్వర్లు కీచకపర్వాన్ని పోలీసులకు చెప్తూ కేసు పెట్టింది. నిందితుడిని మంగళవారం భవానీపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి ఫోను స్వాధీనం చేసుకొని దాన్ని పరిశీలించగా అందులో నగ్న, అసభ్య చిత్రాలు ఉండడంతో వాటిని డిలీట్ చేయించినట్లు పోలీసులు తెలిపారు. అసల్లటం జరిగిందంటే : బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం



భవానీపురం ప్రాంతంలో ఓ మహిళ (36) భర్తతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆమెకు ఇద్దరు పిల్లలు. భర్తతో కలిసి గొల్లపూడిలోని మహాత్మాగాంధీ టోకు వ్యాపార కేంద్రంలో ఆమె హోల్‌సేల్ వ్యాపారం చేస్తుంటారు. భవానీపురం పరిధిలోని ఊర్మిళానగర్‌కు చెందిన ముద్దు బాల వెంకటేశ్వర్లు చిరువ్యాపారి. ఐదేళ్లుగా వారి వద్ద నుంచి సరకులు తీసుకుంటున్నాడు. దీంతో వారిద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. వ్యాపారంలో నష్టం వచ్చిందని డబ్బులు కావాలని వెంకటేశ్వర్లు చెప్పడంతో భర్తకు తెలియకుండా ఆమె రూ.5 లక్షలు ఇచ్చారు. 2024లో డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగడంతో నిందితుడు వాయిదాలు వేస్తూ వచ్చాడు. నవంబరు 2025లో డబ్బులు ఇస్తానని హెచ్‌బీ కాలనీలోని పాత పోలీసుస్టేషన్ రోడ్డులోని ఒక ఇంటికి రావాలని చెప్పడంతో బాధిత మహిళ ఒంటరిగా వెళ్లారు. అనంతరం మత్తు మందు కలిపిన శీతలపానీయం ఇవ్వడంతో దాన్ని తాగిన ఆమె స్పృహ తప్పారు. ఇదే అదునుగా ఆమెపై పలుమార్లు అత్యాచారం చేశాడు. స్పృహ వచ్చిన తర్వాత చూడగా ఆమె ఒంటిపై దుస్తులు లేవు. దీంతో వెంకటేశ్వర్లును నిలదీయగా జరిగిన విషయాన్ని ఆమె భర్తకు చెబుతానని బెదిరించాడు. కాపురం కూలుస్తానని: కొన్ని రోజుల తర్వాత తిరిగి దుకాణం వద్దకు వచ్చి ఆమెను బయటకు పిలిచి ఫోన్‌లో ఉన్న నగ్న చిత్రాలను చూపించి బెదిరించాడు. తాను చెప్పినట్లు చేయకపోతే ఆ చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించి ఆమెపై పలుమార్లు అత్యాచారం చేశాడు. తనకు డబ్బులు కావాలని, ఇవ్వకుంటే చిత్రాలను నీ భర్తకు చూపించి కాపురం చెడగొడతానని బెదిరించాడు. సుపారీ ఇచ్చి భర్తను చంపేస్తానని బెదిరించడంతో రూ.16 లక్షలు ఇచ్చారు. కొంతకాలం తర్వాత ఆమెను బెదిరించి బలవంతంగా తాళి కట్టాడు. ఈ నెల 10న ఆమె ఇంటికి వచ్చి డబ్బులు ఇవ్వాలని, లేకుంటే భర్తకు చెబుతానని బెదిరించాడు. జరిగిన విషయాన్ని ఆమె భర్తకు చెప్పడంతో వారిద్దరూ భవానీపురం పోలీసులను ఆశ్రయించారు. భర్తను చంపుతానని బెదిరింపులు: రూ.21 భర్తను చంపుతానని బెదిరించడం, తనపై పలుమార్లు అత్యాచారం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించగా నెల్లూరు జిల్లా జైలుకు తరలించినట్లు సీఐ ఉమామహేశ్వరరావు తెలిపారు.

# ఏపీలో జనగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో జనగణనకు ప్రజలు సహకరించాలని ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్ కోరారు. ఎన్యూమరేటర్లకు అవసరమైన వివరాలు తప్పకుండా అందించి సెన్సస్ ప్రక్రియకు పూర్తి సహకారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి నంబర్ల నమోదు ప్రక్రియకు ఎటువంటి అడ్డంకులు కల్పించవద్దని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు సెన్సస్ డేటా ఎంతో కీలకమని జె.నివాస్ పేర్కొన్నారు. జనగణనకు ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇది దేశంలో 16వ సెన్సస్ అని, స్వాతంత్ర్యం తర్వాత 8వదిగా ఆయన వెల్లడించారు. కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరుగుతోందని జె.నివాస్ తెలిపారు. దీనికి రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మార్గదర్శకాలు ఇస్తారని, ఏపీ చీఫ్ సెక్రటరీ పర్యవేక్షిస్తారని వివరించారు. రాష్ట్ర నోడల్ ఆఫీసర్‌గా చీఫ్ సెక్రటరీ బాధ్యతలు



నిర్వర్తిస్తారని చెప్పుకొచ్చారు జె.నివాస్. ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులుగా జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఉంటారని తెలిపారు. చార్జ్ ఆఫీసర్లుగా తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు డేటా సేకరణ బాధ్యతలు అప్పగిస్తారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ ప్రక్రియ ఉంటుందన్నారు. ప్రజలు సరైన, పూర్తి వివరాలు ఇవ్వాలని, సెన్సస్ సమయంలో సహకరించాలన్నారు.

# విషాదం.. గ్యాస్ సిలిండర్లు పేలి నలుగురి మృతి



**శ్రీ సత్య సాయి జిల్లా, ఏప్రిల్ 15:** కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. గ్యాస్ మంటలు చుట్టు పక్కల వ్యాపించడంతో భారీ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గ్యాస్ మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు భయపడి బయటకు పరుగులు తీశారు.

# పులివెందులలో గంజాయి ముఠా అరెస్ట్ - కింగ్ పిన్‌గా భరత్ యాదవ్

**పులివెందుల:** పోలీసులు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఒక కీలక ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం ఈ గంజాయి అక్రమ సరఫరాకు ప్రధాన సూత్రధారిగా వ్యవహరించిన భరత్ యాదవ్‌తో సహా మొత్తం పది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దిల్లీకి వెళ్లిన భరత్ యాదవ్ : మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగిన తర్వాత సీబీఐ విచారణ సమయంలో వైఎస్?ఆర్?సీపీ నాయకుల ఆదేశాల మేరకు భరత్ యాదవ్ నిందితులతో కలిసి దిల్లీకి వెళ్లారు. ఆ తర్వాత సునీత, ఆమె భర్తపై ఆరోపణలు చేస్తూ ఈ విషయంపై సీబీఐకి లేఖలు రాశారు. వివేకానందరెడ్డి హత్య కేసులో రెండవ నిందితుడిగా (ఏ2) ఉన్న సునీల్ యాదవ్‌కు భరత్ యాదవ్ దగ్గరి బంధువు. హత్య చేసినట్లు ఆరోపణలు : 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, పార్టీ నాయకుల



సిఫార్సుతో భరత్ యాదవ్ తుపాకీ లైసెన్స్ పొందారు. ఆపై అక్రమ సెటిల్మెంట్లు, బెదిరింపులకు పాల్పడటం ప్రారంభించారు. 2023లో పులివెందులలో పగటిపూట ఒక వ్యక్తిని కాల్చి చంపినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. బాధితుడు తీసుకున్న అప్పును తిరిగి చెల్లించకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఆయనపై ఇంకా పలు ఇతర కేసులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. జైలులో పరిచయాలు : వైఎస్సార్సీపీ హయాంలో పులివెందులకు చెందిన ఇద్దరు కీలక నాయకుల అండతో ఆయన ఎటువంటి భయం లేకుండా నిరాటంకంగా తన కార్యకలాపాలను సాగించారు. సబ్-జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సమయంలో భరత్ యాదవ్ అక్కడే ఉన్న ఇర్ఫాన్ అనే మరో ఖైదీతో పరిచయం పెంచుకున్నారు. జైలు నుంచి విడుదలైన తర్వాత, ఆయన ఒక ముఠా నాయకుడిగా వ్యవహరించాడు. ఒడిశా నుంచి గంజాయి సేకరణ : గంజాయిని సరఫరా చేయడం ప్రారంభించాడు. స్థానిక యువతను, విద్యార్థులను మత్తుపదార్థాల వ్యసనంలోకి దింపారు. ఒడిశా నుంచి గంజాయిని సేకరించే బాధ్యతను ఆయన ఇర్ఫాన్‌కు అప్పగించారు. ఆ తర్వాత, తన పది మంది సభ్యుల ముఠా సహాయంతో ఆ గంజాయిని చిన్న చిన్న విక్రయించేవారు. పోలీసుల విచారణలో కీలక సమాచారం : గత రెండేళ్లుగా ఈ ముఠా గంజాయిని భారీ ఎత్తున పంపిణీ చేయడంలో నిమగ్నమై ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నాలుగు రోజుల క్రితం గంజాయి సంబంధిత కార్యకలాపాల్లో పాల్గొంటున్న ఒక వర్గం మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి, గట్టిగా హెచ్చరించారు. ఆ సమయంలో భరత్ యాదవ్ కూడా అక్కడే ఉన్నారు. అమలులోకి రానున్న కఠిన చర్యలు : ఆ తర్వాత పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించి భరత్ యాదవ్ ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అదనంగా, మరో ఎనిమిది మందిని అరెస్టు చేసి, అక్రమ మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. పులివెందుల ప్రాంతంలో నేరాలకు పాల్పడే శక్తులను అరికట్టేందుకు కఠిన చర్యలు అమలు చేస్తున్నట్లు ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మీడియాకు తెలిపారు.

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

# బిహార్ సీఎంగా సమ్రాట్ చౌధరీ ప్రమాణస్వీకారం- తొలి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు

**బిహార్ :** రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్రానికి చెందిన సీనియర్ బీజేపీ నేత సమ్రాట్ చౌధరీ నూతన ముఖ్య మంత్రిగా బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. పట్నాలోని లోక్ భవన్‌లో జరిగిన ఘన కార్యక్రమంలో గవర్నర్ సయ్యద్ అతా హస్‌నైన్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్?తోపాటు పలు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులు హాజరయ్యారు.రాజ్యసభకు ఎన్నిక వ్వడంతో నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం ద్వారా ఆ మార్పులకు నాంది పలికింది. దీంతో బిహార్‌లో తొలిసారిగా బీజేపీ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా మారింది. ఈ నేపథ్యంలో సమ్రాట్ చౌధరీ సీఎం పదవిని చేపట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. హనుమాన్ ఆలయంలో పూజలుఅయితే సమ్రాట్ చౌధరీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ముందు పట్నాలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత లోక్ భవన్‌కు చేరుకుని అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రులుగా జేడీయూ సీనియర్ నేతలు విజయ్ కె చౌధరీ, బిజేంద్ర ప్రసాద్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ



కూటమి సమీకరణం బిహార్ రాజకీయాల్లో కొత్త సమతుల్యతను సూచిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.1968 నవంబరులో జన్మించిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం గల కుటుంబానికి చెందినవారు. ఆయన తండ్రి శకుని చౌధరీ తారాపుర్ నియోజకవర్గం నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రత్యేక గుర్తింపు పొందారు. అదే నియోజకవర్గం నుంచి సమ్రాట్ చౌధరీ 2025 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా విజయం సాధించి తన ప్రభావాన్ని చాటుకున్నారు. సమ్రాట్ చౌధరీ రాజకీయ ప్రస్థానం 1990లలో ప్రారంభమైంది.మొదట ఆర్జేడీలో చేరి రాజకీయాల్లో అడుగుపెట్టారు. అనంతరం జేడీయూలో చేరి కీలక పాత్ర పోషించారు. 2017 చివర్లో బీజేపీలో చేరిన ఆయన పార్టీ అభివృద్ధికి కృషి చేసి కీలక నాయకుడిగా ఎదిగారు. నీతీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వాల్లో వివిధ శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించి పరిపాలనా అనుభవం సంపాదించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా సమ్రాట్ చౌధరీ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 2023 మార్చి నుంచి 2024 జులై వరకు ఆ పదవిలో కొనసాగుతూ పార్టీని బలోపేతం చేశారు. ముఖ్యంగా బీసీ వర్గాల్లో పార్టీకి బలం చేకూర్చడంలో ఆయన పాత్ర ప్రముఖంగా నిలిచింది. కుష్వాహా వర్గానికి చెందిన ఆయనకు ఆ సమాజంలో గట్టి పట్టుంది.ఒకప్పుడు విమర్శలు చేయగా!ఒక దశలో నీతీశ్ కుమార్‌పై తీవ్ర విమర్శలు గుప్పిం చిన సమ్రాట్ చౌధరీ, ఆయనను అధికారంలో నుంచి దింపేవరకు తలపాగా తొలగించనని ప్రకటించడం అప్పట్లో రాజకీయంగా పెద్ద చర్చకు దారితీసింది. అయితే తర్వాత రాజకీయ సమీకరణాలు మారడంతో జేడీయూ మళ్లీ బీజేపీతో చేతులు కలపగా, సమ్రాట్ చౌధరీ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. అయోధ్య కు వెళ్లి తన ప్రతిజ్ఞను విరమించడం కూడా అప్పట్లో వార్తల్లో నిలిచింది.2024లో బీజేపీ-జేడీయూ కూటమి పునరుద్ధరణ తర్వాత సమ్రాట్ చౌధరీ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించడంతో ఆయనకు సీఎం పదవి దక్కే అవకాశాలు పెరిగాయి. చివరకు నీతీశ్ కుమార్ రాజీనామాతో ఆ అంచనాలు నిజమయ్యాయి. సమ్రాట్ చౌధరీ ఎదుగుదలలో మరో ముఖ్య అంశం ఆయన సామాజిక వర్గం కుశ్వాహాపై ఉన్న ప్రభావం. ముఖ్యంగా ఓబీసీ వర్గాల్లో ఆయనకు ఉన్న మద్దతు బీజేపీకి కీలక బలం గా మారింది.ఇక కొత్త సీఎం గా సమ్రాట్ చౌధరీ ముందున్న సవాళ్లు కూడా తక్కువ కావు. నీతీశ్ కుమార్ దశాబ్దాల పాలన తర్వాత రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, కూటమి రాజకీయాలను సమతుల్యం చేయడం వంటి అంశాలు ఆయనకు కీలకంగా మారనున్నాయి. సుశాసన్ బాబుగా పేరుగాంచిన నీతీశ్ పాలన తర్వాత ప్రజల అంచనాలు కూడా ఎక్కువగా ఉండటం గమనార్హంమొత్తంగా చూస్తే, బిహార్ రాజకీయాల్లో ఇది ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైనట్లు స్పష్టమవుతోంది. బీజేపీ తొలిసారిగా రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అధికారం చేపట్టడం, సమ్రాట్ చౌధరీ వంటి కొత్త నాయకత్వం బాధ్యతలు స్వీకరించడం రాష్ట్ర భవిష్యత్తుపై ఆసక్తిని పెంచుతోంది. ఇప్పుడు ఆయన నాయకత్వంలో బిహార్ ఎలాంటి దిశగా ముందుకు సాగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

# కేంద్రంపై విరుచుకుపడ్డ స్టాలిన్



**న్యూఢిల్లీ/చెన్నై, ఏప్రిల్ 15:** దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన ( బిల్లు హాట్ టాపిక్ అయింది. గురువారం) లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాలు మిశ్రమ గళాన్ని వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.డీలిమిటేషన్ ప్రక్రియను దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న 'చారిత్రక అన్యాయం' గా స్టాలిన్ అభివర్ణించారు. 'కేంద్ర ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోంది. జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.తమిళనాడు అంతటా 'బ్లాక్ ఫ్లాగ్' నిరసనఈ బిల్లుకు వ్యతిరేకంగా రేపు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు.జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి. ఈ పోరు కేవలం కాదు, దక్షిణాది రాష్ట్రాల ఉనికి, గౌరవం కోసమని విపక్ష పార్టీలు చెబుతున్నాయి.

# రాఘవ్ చద్దాకు జడ్‌ం సెక్యూరిటీ తొలగించిన ఆప్ ప్రభుత్వం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:**కొంతకాలంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దాకు, ఆమ్ ఆద్మీ పార్టీకి మధ్య వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాఘవ్ చద్దాకు కల్పించిన జడ్‌ంసెక్యూరిటీని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ సెక్యూరిటీని రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన గంటల వ్యవధిలోనే కేంద్రం ఆయనకు జడ్ కేటగిరి సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. దీనిపై కేంద్ర హోం శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.ఈ సెక్యూరిటీ ఆయనకు పంజాబ్‌తోపాటు ఢిల్లీలో కూడా వర్తిస్తుంది. జడ్ సెక్యూరిటీలో పారామిలిటరీ సైనికులు కూడా ఉంటారు. ప్రస్తుతానికి చద్దాకు ఢిల్లీ పోలీసులు గట్టి భద్రత కల్పిస్తున్నారు. కేంద్రం పూర్తి భద్రత కల్పించేవరకు ఢిల్లీ పోలీసులదే బాధ్యత. ఇంటెలిజెన్స్ బ్యూరో అందించిన సమాచారం ఆధారంగా కేంద్రం ఈ భద్రత ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. చద్దాకు భద్రత



తొలగించడం ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీకి, చద్దాకు మరింత దూరం పెరిగిందని స్పష్టమవుతోంది. రాజ్యసభలో చద్దా ఆప్ తరఫున ఎంపీగా కొనసాగుతున్నారు. ఆయనకు ఇంత వరకు పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వమే జడ్‌ం సెక్యూరిటీ కల్పిస్తూ వచ్చింది. రాజ్యసభలోనూ చద్దాకు ఆప్ మంచి స్థానం ఇచ్చింది. రాజ్యసభలో ఆప్ తరఫున డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియమించింది. ఇటీవల ఉన్నట్లుండి చద్దాను ఆ పదవి నుంచి తొలగించింది.

# మోదీ తప్పుదోవ పట్టించే వ్యక్తి- డీలిమిటేషన్ విషయంలో దేశాన్ని మోసం చేస్తున్నారు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:**నియోజకవర్గాల పునర్విభజన విషయంలో ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ మండిపడి ంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ప్రభు త్వం తీసుకురానున్న బిల్లులు షోకాల్డ్ లీడర్ (మోదీని ఉద్దేశించి) ఇచ్చిన హామీలకు విరుద్ధం గా ఉన్నాయని ఆరోపించింది. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో మోదీ దేశాన్ని ఉద్దేశపూర్వకంగా మోసం చేస్తున్నారని విమర్శించింది. డీలిమిటేషన్ వల్ల లోక్‌సభలో దేశంలోని దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలు, తూర్పున ఉన్న రాష్ట్రాలు తమ సీట్లను కోల్పో తాయని తెలిపింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు."ప్రధాని మోదీకి ప్రజలను తప్పుదోవ పట్టించడంలో అసమాన మైన సామర్థ్యం ఉంది. అదే ఆయనలోని ఏకైక ప్రత్యేక లక్షణం. ఆయన (మోదీ) పొరపాటున కూడా నిజం చెప్పే అలవాటు లేని వ్యక్తి. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో మోదీ దేశాన్ని ఉద్దేశపూర్వకంగా మోసం చేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో కేంద్ర సర్కార్ తీసుకొచ్చే బిల్లులు, మోదీ ఇస్తున్న హామీలన్నింటికీ విరుద్ధంగా ఉన్నాయి. ప్రధాని, ఆయన సహచరులు కొందరు చెప్పినట్లుగా లోక్‌సభలో



పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు."లోక్‌సభ స్థానాల సంఖ్యను 50 శాతం పెంచినా ఆ పెరుగుదల ప్రతి రాష్ట్రానికి దామాషా పద్ధతిలో వర్తించదు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అనేది ఆయా నియోజక వర్గాల జనాభా ఆధారంగా జరుగ ుతుంది. ఈ ప్రక్రియ ఫలితంగా లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24.3 శాతం నుంచి సుమారు 20.7 శాతానికి తగ్గిపోతుంది. గత వారం నేను వ్యక్తం చేసిన ఆందోళనలు నిజమయ్యాయి. లోక్‌సభ సీట్ల సంఖ్య 543 నుంచి 815కి అంటే 50 శాతం పెరిగినప్పుడు, తమిళనాడులో ఎంపీ సీట్ల సంఖ్య 39 నుంచి 58కి పెరుగుతున్నట్లు పైకి కనిపిస్తుంది. కానీ ఇది ఒక భ్రమ మాత్రమే. నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు తమిళనాడులో లోక్‌సభ స్థానాల సంఖ్య తిరిగి 46కి తగ్గిపోతుంది. మరోవైపు, ఉత్తర్‌ప్రదేశ్ సీట్ల సంఖ్య మొదట 80 నుంచి 120కి పెరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత అది మరింత పెరిగి సుమారు 140కి చేరుకుంటుంది. సమాఖ్య వ్యవస్థ సమతుల్యతను సమూలంగా మార్చివేసేందుకు ఉద్దేశించిన ఒక దురుద్దేశపూరితమైన, కుట్రపూరితమైన చర్య ఇది. దీనిని కచ్చితంగా వ్యతిరేకించాలి. " అని చిదంబరం వ్యాఖ్యానిం చారు. రిజిజుపై మాణికం ఠాగూర్ మండిపాటు మరోవైపు, డీలిమిటేషన్ ప్రక్రియపై కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా లోక్‌సభ సీట్లను పెంచాలన్న ప్రతిపాదనను వివక్ష చర్యగా పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రతి వర్గానికి, ప్రాంతానికి, రాష్ట్రానికి సముచిత ప్రాతినిధ్యం ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసినం దుకు, తక్కువ జనాభా ఉన్నందుకు దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని, నైష్పత్తిక ప్రాతిపదికన సీట్లు పెంచుతున్నందున అవి లాభపడతాయని వెల్లడించారు. డీలిమిటేషన్ చేపట్టడం దక్షిణాది రాష్ట్రాలకూ అదృష్టమేనని కొనియాడారు. ఈ నేపథ్యంలో రిజిజు వ్యాఖ్యలకు మాణికం ఠాగూర్ కౌంటర్ వేశారు.

అన్ని రాష్ట్రాలకు ఏకరీతిగా, దామాషా ప్రకారం సీట్లను పెంచుతామన్న మాట ఏమైంది? అది జరగలేదు. ప్రధాని హామీలను నమ్మలేం. నియోజకవర్గాల పునర్విభజన వంటి సున్నితమైన విషయంలో కూడా ఆయన తన అధికార దాహం నుంచి బయటపడి ఒక రాజనీతిజ్ఞుడిగా వ్యవహరించలేకపోతున్నారు. " అని జైరాం రమేశ్ మండిపడ్డారు.ఈ బిల్లు దురుద్దేశపూరితమైనది, కుట్రపూరితమైనది : కాంగ్రెస్ ఎంపీ జన ప్రక్రియ కోసం ప్రతిపాదించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026పై కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ పి. చిదంబరం మండిపడ్డారు. ఈ బిల్లును దురుద్దేశపూరితమైన, కుట్రపూరిత మైనదిగా అభివర్ణించారు. ఈ బిల్లు ద్వారా

# మహిళలకు నెలకు రూ.2000

**చెన్నై:** బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాలకు సమానంగా లబ్ధిచేకూర్చుతుందని కేంద్రమంత్రి జేపీ నడ్డా అన్నారు. మహిళలకు నెల రూ.2 వేలు ఇస్తామని, అలాగే తమిళ సంప్రదాయ పండుగ తైపూసం ను రాష్ట్ర ఉత్సవంగా జరుపనున్నట్లు ప్రకటించారు. గిండిలోని ఓ హోటల్‌లో మంగళవారం ఉదయం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి జేపీ నడ్డా ముఖ్యఅతిథిగా హాజరై బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు.ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబబాధ్యతలు నిర్వర్తిస్తున్న మహిళలందరికి ప్రతినెలా రూ.2వేల ఆర్థిక సాయంతో పాటు యేడాదికొకమారు ప్రతి కుటుంబానికి రూ.10వేల చొప్పున పంపిణీ చేస్తామన్నారు.



అలాగే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పొంగల్, తమిళ ఉగాది, దీపావళి సమయంలో అందజేస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను పూర్తిస్థాయిలో అడ్డుకునేలా 'జీరో-ఎ?ఫఐఆర్' విధానాన్ని ప్రవేశపెట్టనున్న ట్లు తెలిపారు. బాధితుల తరుపున న్యాయస్థానాల్లో సాక్ష్యం చెబుతున్నవారికి భద్రతకల్పించడంతో పాటు లైంగిక వేధింపులు, అత్యాచార కేసుల విచారణల నిమిత్తం ప్రత్యేక ఫాస్ట్‌కోర్టులు ఏర్పా టు చేస్తామన్నారు. న్యాయస్థా నాలు, బస్సులు, పాఠశాలలు, కళాశాలల్లో 'నిర్భయనిధి' తో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళల నేతృత్వంలో పనిచేస్తున్న సహకా రసంఘాలు, స్వయం సహాయక బృందాలకు, చిన్న,సూక్ష్మ పరిశ్రమలకు, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకునేందుకు వీలుగా రూ.50లక్షల వరకు వడ్డీలేని రుణం మంజూరు చేస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. తైపూసం ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తామన్నారు. మదురై జిల్లా తిరుప్పరంకుంద్రం కొండ శిఖరంపై కార్తిక దీపం వెలిగించేందుకు తగినఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తమిళనాడును తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శాఖ రూపొందిస్తామని, సముద్రమార్గంలో స్మగ్లింగ్‌ను అడ్డుకునేలా ప్రత్యేక దర్యాప్తు విభాగం ఏర్పా టు, ఈ కేసులపై త్వరితగతిన విచారణ జరిపేందుకు ప్రత్యేక కోర్టులతో పాటు, స్మగ్లింగ్ ముఠాలకు ఎన్‌డీపీఎస చట్టం కింద మరణశిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై, డా.తమిళిసై, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# వందేమాతరం పాడని ఇద్దరు కార్పొరేటర్లపై ఎఫ్ఐఆర్ నమోదు



**ఇండోర్:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ మున్సిపాల్టీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు.. వందేమాతరం(గీతాన్ని ఆలపించని విషయం తెలిసిందే. మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం సమయంలో జాతీయ గీతం వందేమాతరాన్ని పాడేందుకు నిరాకరించారు. ఏప్రిల్ 8వ తేదీన ఈ ఘటన జరిగింది. కాంగ్రెస్ కార్పొరేటర్ ఫౌజియా షేక్ ఆలిమ్ వందేమాతర గీతం పాడేందుకు వ్యతిరేకించారు. ఇస్లామిక్ విశ్వాసాల ప్రకారం ఆ పాట పాడలేనని చెప్పిందామె. మరో కాప్పొరేటర్ రూబినా ఇక్బాల్ ఖాన్ కూడా ఫౌజియాకు మద్దతు పలికింది. స్వతంత్ర్య కార్పొరేటర్‌గా గెలిచిన రూబినా ఆ తర్వాత కాగ్రెస్ పార్టీలో చేరారు.ఆ ఇద్దరు జాతీయ గీతాన్ని ఆలపించేందుకు నిరాకరించారు. బీజీరోడ్డ పోలీసు స్టేషన్‌లో 196 బీఎన్ఎస్ సెక్షన్ కింద ఫౌజియా, రుబినాపై కేసు నమోదు అయ్యింది. ఆ ఇద్దరికీ సమన్లు ఇచ్చిన పోలీసులు గడిచిన రెండు రోజుల పాటు వారిని విచారించారు. వారి వద్ద నుంచి వాంగ్మూలం తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. కాగ్నిజల్ అఫెన్స్‌గా భావిస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. సమగ్రరీతిలో ఈ కేసును విచారిస్తున్నట్లు చెప్పారు.


# దద్దరిల్లిన సారండా అటవీ ప్రాంతం.. మావోలు, భద్రతా దళాల మధ్య ఎదురుకాల్పులు



**రాంచీ:** జార్ఖండ్‌లోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. చోటా నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బాబుదేరా అడవిలో భద్రతా దళాలు కూంబింగ్ చేస్తుండగా (బుధవారం) తెల్లవారుజామున ఇరువర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో వారి మధ్య ఎదురుకాల్పులు మట్నదలయ్యాయి.ఈ దాడిలో పలువురు మావోలకు బుల్లెట్ గాయాలు అయ్యాయని, మరికొంతమంది ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత మిసిర్ బెస్రా కోసం బాబుదేరా అడవిలో సీఆర్పీఎఫ్ కోబ్రా బెటాలియన్, జార్ఖండ్ జాగ్వార్, జిల్లా పోలీస్ సంయుక్త బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా ఎన్‌కౌంటర్ జరిగింది.ఈ సందర్భంగా ఓ పోలీసు ఉన్నతాధికారి మాట్లాడుతూ..'మిసిర్ బెస్రా కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించాయి. వారిని చూడగానే తొలుత మావోయిస్టు దళం కాల్పులు జరిపింది. దీంతో భద్రతా దళాలు ఎదురుకాల్పులకు దిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు చనిపోయినట్లు అనుమానిస్తున్నాం. అయితే, ఇంతవరకూ మృతదేహాలు లభించలేదు. ఇరువైపులా కాల్పులు కొనసాగుతున్నాయి' అని తెలిపారు.

# డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కోసం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్రవర్గాలు తెలిపాయి. లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పినట్లు జాతీయ మీడియా పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదని కేంద్రవర్గాలు పేర్కొన్నాయి. 2011 జనాభా లెక్కలు ఇక్కడ నిర్ణయాత్మక అంశం కావని తెలిపాయి. అంటే దామాషా పరంగా చూస్తే ఎటువంటి మార్పూ ఉండదని, ప్రాతినిధ్యం తగ్గుతుందేమోనన్న దక్షిణాది ఆందోళనలను ఈ విధానం నివారిస్తుందని వివరించాయి. దక్షిణాది రాష్ట్రాలకు ఎటువంటి నష్టమూ వాటిల్లదని, ప్రతీ రాష్ట్రానికి కేటాయించిన సీట్ల సంఖ్య కూడా 50 శాతం పెరుగుతుందని స్పష్టం చేశాయి.అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం : నిర్మలా సీతారామన్ మరోవైపు నియోజకవర్గాల



పునర్విభజనను ప్రతిపక్ష కూటమి వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? స్పందించారు. డీలిమిటేషన్ కమిషన్ ప్రతి రాజకీయ పార్టీని సంప్రదిస్తుందని స్పష్టం చేశారు. బంగాల్?లోని పూర్వ బర్ధమాన్‌లో పర్యటించిన ఆమె, ఈ మేరకు ప్రముఖ వార్త సంస్థ ఏఎన్ఐతో మాట్లాడారు. డీలిమిటేషన్ విభజిస్తుందన్న బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్య లపై నిర్మలా సీతారామన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆమె మహిళలకు రిజర్వేషన్లను ఆపి, బంగాల్ ప్రజల మనసుల్లో భయాన్ని నింపడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "లోక్‌సభలో సీట్లను 850కి పెంపు అనేది ఒక గరిష్ట పరిమితి. ప్రతి రాష్ట్రానికి ఒక డీలిమిటేషన్ కమిటీ ఉంటుంది. అది అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం తీసుకుంటుంది. మరి భయం ఎందుకు? మీకు ఎస్?ఐఆర్? అంటే భయమా? ఎన్నికల సంఘం, పార్లమెంట్ ఆమోదించిన ప్రతి చట్టం గురించి మీకు భయం. కానీ ఇక్కడ మీరేమీ చేయరు" అని నిర్మలా సీతారామన్ అన్నారు.ఖర్గే నివాసంలో కాంగ్రెస్ కీలక సమావేశం ఇదిలా ఉండగా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ల చట్టానికి సంబంధించిన వ్యూహాన్ని చర్చించేందుకు కాంగ్రెస్ కీలక సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంట్?లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీకి అగ్రనేతలు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మహిళా రిజర్వేషన్ల అంశంతో పాటు నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కూడా చర్చించారు. కాగా, మహిళా రిజర్వేషన్ల చట్టం, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం మంగళవారం ఎంపీలకు పంపిణీ చేసింది.

# నిశ్శబ్ద పోరాటం

మగాడి జీవితమో..
నిశ్శబ్ద ఆరాట పోరాటం
పిల్లాడిగా ఆటపాటలు
తండ్రి వేలు పట్టి నడకలు
అమ్మ ఒడి కన్నీటిని తుడిచే గుడి !

అమ్మ ఒడి లోంచి బడిలోకి..
బతుకు అర్థంతో పాటు..
అర్థాన్ని ఆర్జించే జ్ఞాన సమపార్జన
ఉద్యోగ ఉపాధుల వేటలు
జీవనోపాధికి ఏదో ఒక వృత్తిలో మునకలు !

పెళ్లితో తలపై కుటుంబ భారం
ఎదిగే కొద్దీ తన ఇష్టాల్ని..
చంపుకొని కుటుంబ నవ్వుల కోసం..
అలుపెరుగని అవిశ్రాంత పరుగులు చేస్తూ..
గెలుపోటముల నడుమ నలిగి పోతాడు !

భర్త, తండ్రి అయ్యాక అతనో డైరీ మాత్రమే
తన డైరీ పేజీల్లో ఖర్చులు, బాధలే మరి
చెమట వరదల పెట్టుబడితో..
కుటుంబ నవ్వుల పంటను సాగు చేస్తూ..
అప్పులు, నొప్పులతో ఒంటరై పోతాడు !

తన రెక్కల కింది పెరిగిన పిల్లలు..
ఎదిగి ఎగిరి పోయాక ఒంటరై పోయి..
ఆలి ఒడిలో పిల్లాడిలా ఒరిగి పోతాడు
జీవితాంతం అందరి కోసం బతికి..
చివరగా జ్ఞాపకాలతో మిగిలిపోతాడు !

తను ఎన్నిసార్లు ఓడినా..
కుటుంబం గెలుపును కోరుకుంటూ..
కన్నీటిని కలల సాగుకు వాడుకుంటూ..
చెమట చుక్కలతో సాఫల్య స్నానం చేస్తూ..
ఒంటరిగా వచ్చి ఒంటరిగానే నిష్క్రమిస్తాడు !


మధుపాళీ

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**శెట్టూరు మండలం ఏప్రిల్ 15** కంబదూరు మండలం ఓబగానపల్లి గ్రామం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఓబగానపల్లి గ్రామ ఎస్సీ కాలనీ వాసులు అందరు కలిసి కేక్ కట్టింగ్ చేసి, వెండి రథంలో అంబేద్కర్ గారి ఫోటో పెట్టి డీజేతో ఊరేగింపు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎం ఈ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్పగారి గంగాధర అన్నగారు ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు ఎం ఈ ఎఫ్ మల్లికార్జున అన్న గారు పాల్గొన్నారుధ

## నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరై చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు .




**ఎన్టీఆర్ ఏప్రిల్ 15** జగ్గయ్యపేట మండలం అన్నవరం గ్రామానికి చెందిన మర్రి సైదాబాబు–మాధవి కుమారుడు కుమార్తె భ్రమర లోకేష్ ల నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరై చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్–ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కేత సైదయ్య, బలుసుపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు శీలం ప్రభాకరరావు, మాజీ సర్పంచ్ మీగడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు చారుగుండ్ల వీరభద్రం, చిగురుపాటి విజయ సారథి, యలమందల శివపాదం మురుకుంట్ల అశోక్, యలమందల శ్రీహరి చారుగండ్ల ఏడు కొండలు, రేగల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలులో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ - పాల్గొన్న తన్నీరు నాగేశ్వరరావు




**ఎన్టీఆర్ డిస్టిక్ ఏప్రిల్ 15** పెనుగంచిప్రోలు పట్టణంలోని తుఫాన్ కాలనీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగాయి. అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ వేడుకలకు జగ్గయ్యపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్, మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ "భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయం. కులమతాలకు అతీతంగా సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని తెలిపారు"ఇంతటి మహోన్నతమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పెనుగంచిప్రోలు గ్రామ వైసీపీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్ కి , తుఫాన్ కాలనీ అంబేద్కర్ కమిటీ సభ్యులు చింతమాల హరి టీమ్, మరియు గడాటి పెద్దోడు కు నాగేశ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ డీసీపీ షెరీన్ బేగం ఆదేశాల మేరకు జగ్గయ్యపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద ట్రాఫిక్ అవగాహన సదస్సు





**ఎన్టీఆర్ డిస్టిక్ ఏప్రిల్ 15**జగయ్యపేట్ట పట్టణంలోని ఈరోజు న ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ డీసీపీ షెరీన్ బేగం ఆదేశాల మేరకు జగ్గయ్యపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వాహనదారులకు రహదారి భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు గురించి వివరంగా అవగాహన కల్పించబడింది.హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, సీటు బెల్ట్ వినియోగం, వేగ పరిమితులను పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచనలు ఇవ్వబడినవి. అలాగే మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని తెలియజేయబడింది.గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వివరించి, వాటి కారణాలు మరియు నివారణ చర్యలపై చర్చించడం జరిగింది. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకూ సహకరించాలని సూచించబడింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

# యునెస్కో జాబితాలో 'భగవద్గీత', భరత మహర్షి 'నాట్యశాస్త్రం'

ప్రపంచ వారసత్వ దినం లేదా అంతర్జాతీయ జ్ఞాపక చిహ్నాలు, ప్రదేశాల దినం సందర్భంగా 18 ఏప్రిల్ 2025 రోజున యునెస్కో "మెమొరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్" జాబితాలో మన భారత దేశానికే గర్వకారణమైన భగవద్గీత, భర్త ముని రచించిన నాట్యశాస్త్రం అనబడే రాతప్రతులను చేర్చుతున్నట్లు వెలువడిన వార్త దేశభక్తులకు ఎంతో సంతోషాన్ని కలిగించడం జరిగింది. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 72 దేశాలకు/ఇతర అంతర్జాతీయ సంస్థలకు చెందిన 74 రాతప్రతులను ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో చేర్చడం, అందులో 2 మన గ్రంథాలు చోటు దక్కించుకోవడం సముచితంగా ఉన్నది. వీటితో కలిపి ఇప్పటి వరకు 570 రాతప్రతులు లేదా సంస్థలు యునెస్కో జాబితాలో చోటు దక్కించుకున్నాయి. తరతరాలకు మానవీయ విలువలు, నాట్యశాస్త్ర మెళకువలకు దారి చూపిస్తున్న మన రెండు పురాతన ఇతిహాస గ్రంథాలైన భగవద్గీత, నాట్యశాస్త్రం రాతప్రతులకు ఇప్పటికైనా అంతర్జాతీయ గుర్తింపు రావడం హర్షదాయకం.

భగవంతుడి ఉపదేశం – భగవద్గీత:
హిందూ మతానికి చెందిన ఏకైక అద్భుతమైన ఆధ్యాత్మిక గ్రంథం, క్రీ: పూ: 3137 ప్రాంతంలో చెప్పబడిన భగవద్గీత మన జీవన విలువలను భగవంతుడే కృష్ణుడి రూపంలో బోధించిన జీవిత పాఠం. వేద వ్యాసుడు సంస్కృతంలో రచించిన మహాభారత ఇతిహాసంలోని భీష్మ పర్వం 25వ అధ్యాయం మొదలు 42వ అధ్యాయం వరకూ 18 అధ్యాయాలు 700 శ్లోకాలుగా భగవద్గీత చెప్పబడింది. భగవంతుడి ఉపదేశమే భగవద్గీత పవిత్ర గ్రంథంగా హిందూ సమాజాన్ని నిత్యం జాగృత పరుస్తున్నది. సాక్షాత్తు కృష్ణ భగవానుడే తన శిష్యుడైన అర్జునుడికి బోధించిన జ్ఞానమే గీతోపనిషత్తు లేదా గీతగా కూడా బహుళ ప్రచారం పొందింది. ఉపనిషత్తుల సారం, కర్తవ్యనిర్వహణ పాఠం, పాపహరణకు మార్గమని విశ్వసిస్తూ భగవద్గీతను ఆచరించడం కొనసాగుతోంది. భగవద్గీతలో 18 అధ్యాయాలు లేదా యోగాలు ఉండగా, వాటిలో 1 – 6 వరకు కర్మషట్కము, 7 – 12 వరకు భక్తిషట్కము, 13 – 18 వరకు జ్ఞాన షట్కము అని పిలుస్తారు. భగవద్గీతలోని 18 యోగాల్లో అర్జున, సాంఖ్య, కర్మ, జ్ఞాన, కర్మసన్యాస, ఆత్మసంతృప్తిని, జ్ఞానవిజ్ఞాన, అక్షర పరబ్రహ్మ, రాజవిద్యారాజగుహ్య, విభూతి, విశ్వరూప్, భక్తియోగ, క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ, గుణత్రయవిభాగ, పురుషోత్తమప్రాప్తి, దైవాసురసంపద్విభాగ, శ్రద్ధాత్రయ విభాగ, మోక్షసన్యాస యోగాలు ఉన్నాయి. భారత్ దేశ భాషలతో పాటు అనేక విదేశీ భాషల్లో కూడా అనువదించబడిన భగవద్గీత చూపిన మార్గాన్ని ఎంచుకున్న గాంధీ, రామకృష్ణ పరమహంస, వివేకానంద లాంటి అసంఖ్యాక మేధావులు మనకు నిత్యం ప్రేరణగా నిలుస్తూన్నారు.

భరత మహర్షి రచించిన నాట్యశాస్త్రం:
యునెస్కో మెమొరీ ఆఫ్ ది వరల్డ్ జాబితాలో చోటు దక్కించుకున్న నాట్యశాస్త్రాన్ని (నాట్య అనగా నాట్యం, శాస్త్రం అనగా సైన్స్ అని అర్థం) నాట్యవేదంగా కూడా పిలువబడుతున్నది. శాస్త్రీయ, సంస్కృత కళలకు సంబంధించిన అన్ని అంశాలను కలిగి ఉన్న వివరణాత్మక గ్రీరంథం భారత నాట్యశాస్త్రం. మహర్షి భరతుడు రచించాడు. నాట్య విద్యలో వెలువడిన అఖిల గ్రంథాల్లోకి ప్రమాణమైనది నాట్యశాస్త్ర మహాగ్రంథం. క్రీ పూ 200 – క్రీ శ 200 (500 బిసిఈ నుంచి 500 సిఈ వరకు) మధ్యకాలానికి చెందిన నాట్య వేదంలో 36 అధ్యాయాలు, 6000 శ్లోకాలు ఉన్నాయి. నాట్యానికి ప్రయోజనాలు అనేకం. అన్నింటిలోకి మహారసమే నాట్యశాస్త్ర ప్రధాన ప్రయోజనం. నాట్యశాస్త్ర గ్రంథంలో వేదిక నిర్మాణం, భావ – రస సిద్ధాంతం, భావ వ్యక్తీకరణ, నటనా శైలులు, శరీర కదలికలు లేదా అభినయం, అలంకరణ–దుస్తులు, కళా దర్శకుడి పాత్ర, సంగీత వాయిద్యాలు, కళతో సంగీతాన్ని ఏకీకృతం చేయడం లాంటి ప్రధాన అంశాలు ఉన్నాయి. నాట్య శాస్త్ర కళలో నిఘంటువుగా లేదా ఎన్‌సైక్లోపీడియాగా గుర్తించబడిన భరత మహర్షి నాట్యశాస్త్రం "రస" సిద్ధాంతానికి ప్రసిద్ధి.

అన్ని కాలాలకు అనుగుణంగా ఉన్న ఈ మహాగ్రంథాల నుంచి ప్రపంచ మానవాళి ఎన్నో జీవన విలువను నేర్చుకోవలసి ఉన్నది. హిందువులకు గర్వకారణంగా నిలుస్తున్న భగవద్గీత, నాట్యశాస్త్ర లోతులను తెలుసుకొని, జీవన సన్మార్గాన్ని ఎంచుకొని మోక్షం పొందడానికి మనవజాతి పాటు పడాలి. మన సంస్కృతి సంప్రదాయాలను, వారసత్వ సంపదలను కాపాడుకుంటూ ఇతిహాసాల నుంచి ముక్తి మార్గాలను తెలుసుకుంటూ జీవనయానం చేద్దాం, యునెస్కో గుర్తింపు సందర్భంగా శుభాకాంక్షలు పరస్పరం పంచుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కంఠ స్వర ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామా !

### (16 ఏప్రిల్ "ప్రపంచ కంఠ స్వర దినోత్సవం" సందర్భంగా)

మన కంఠ స్వరమే మన గుర్తింపు. కంఠ స్వరమే సంభాషణలకు పునాది. మన స్వరం మనకు ఖ్యాతిని ఆర్జించి పెడుతుంది. మన వాయిస్ సాగినంత కాలం దాని ప్రాధాన్యం తెలియదు. గొంతు పెకలడం మానేస్తే మన కంఠ స్వర శక్తి ఎంతో తెలుస్తుంది. స్వర ఆరోగ్య పరిరక్షణకు మనం తీసుకునే జాగ్రత్తలు చాలా తక్కువ. పౌర సమాజంతో సమాచార వితరణకు స్వరమే మూలాధారం. గట్టిగా అరవడం, కీచు గొంతుతో ఝూంకారం చేయడం, గట్టిగా నవ్వటం, ఏడ్వడం, పాటలు పాడడం, పడని ద్రవ ఆహార పదార్థాలను తీసుకోవడం, సంభాషణా చాతుర్య మెలకువలు తెలవకపోవడం, పొగ తాగడం లాంటి పలు కారణాలతో మన కంఠ స్వరం అనారోగ్యం పాలు అవుతుందని మనకు తెలుసు. కంఠ స్వరం తడబడిన వేళ సత్వరమే గొంతు వైద్యులను సంప్రదించడం విధిగా చేయాలి.

ప్రపంచ కంఠ స్వర దినోత్సవం – 2026 ఇతివృత్తం:
మన కంఠ స్వర ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి, వాయిస్‌ను ప్రభావితం చేసే అంశాలను ప్రచారం చేయడానికి ప్రతి ఏట 16 ఏప్రిల్ రోజున "ప్రపంచ కంఠ స్వర దినోత్సవం" లేదా "వరల్డ్ వాయిస్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. 2026 ప్రపంచ వాయిస్ దినోత్సవం ఇతివృత్తంగా "మన కంఠ స్వరాన్ని సంపక్షించుకోవడం (కేరింగ్ ఫర్ అవర్ వాయిసెస్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. వాయిస్‌లో వచ్చే ప్రతికూల మార్పులను తొలి దశలో గుర్తించడం, సరైన వైద్య చికిత్సలు పొందడం, స్వర సంబంధ ఆరోగ్య పరిరక్షణ పరిశోధనలు కొనసాగించడం, వాయిస్ సమస్యలు ఉన్న వారికి చేయూత ఇవ్వడం, కంఠ స్వర ఆధార కళాకారులను తగు రీతిలో మార్గ నిర్దేశనా చేయడం, వాయిస్ ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు జాగ్రత్తలు అవగాహన పరచడం లాంటి అంశాలతో సమాధానం చెప్పవచ్చు.

పాటలు పాడే కళాకారులు, నాటక రంగ కళాకారులు, ఉపాధ్యాయులు, మోటివేషనల్ స్పీకర్స్, ప్రవచనకర్తలు, ఇతర స్వర ఆధార విధులు నిర్వహించే వారు మాత్రం తమ వాయిస్ ఆరోగ్య సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. కంఠ స్వరం మారినట్లు గమనించిన వెంటనే ఈఎన్‌టీ వైద్యుల సలహాలను పొందడానికి అలసత్వం పనికి రాదు. నిత్యం హైడ్రేట్ కావడం లేదా గొంతు తడారకుండా చూసుకోవడం, సరైన స్వర స్థాయిని ఎన్నుకోవడం, తరుచుగా వైద్యుల సలహాలు తీసుకోవడం లాంటి జాగ్రత్తలను పాటిస్తూ, మన కంఠ స్వరంతో పౌర సమాజంతో సత్సంబంధాలను కొనసాగిద్దాం, సరైన వాయిస్ వాడి ఇతరుల మనసు దోచేసుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# పేద ప్రజలకు సేవలందించడమే ఆలయ ఫౌండేషన్ లక్ష్యం...!

### --ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సభ్యులు తీట్ల రమేష్.

పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్య సదుపాయాలకు సంబందించిన సేవలందించడమే ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి మార్గదర్శనం లో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ లక్ష్యమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సభ్యులు తీట్ల రమేష్ బాబు పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన నక్క మొండయ్య భార్య లక్ష్మి కి గతంలో అనారోగ్యం వల్ల శస్త్ర చికిత్స ద్వారా మోకాలు పై వరకు తొలగించారు. ఆలయ ఫౌండేషన్ సిఈఓ కీర్తి నాగార్జున ద్వారా హైదరాబాద్ కు వెళ్లిన లక్ష్మికి ఇటీవల కృత్రిమ కాలు అమర్చడం జరిగింది.బుధవారం మొగిలిపాలెం వచ్చిన సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని



తెలిపారు. కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం నరహరి బసంత్ నగర్ లో పెద్ద ఆసుపత్రి కట్టించినట్లు తెలిపారు. ఉన్నత చదువులతో పాటుగా ఉపాధి కల్పన లో పెద్ద, పెద్ద కార్పొరేటు కంపెనీ ల ద్వారా ఉద్యోగ అవకాశాలకోసం క్యాంప్ లు కూడా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కృత్రిమ కాలు అమర్చడం కోసంబాధితుల పక్షాన ఫౌండేషన్ ను సంప్రదించిన మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావ్ మరియు న్యాయవాది బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి లకు ధన్యవాదములు తెలిపారు. సర్పంచ్ తాట్ల తిరుపతి,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,వార్డు సభ్యులు చెన్నబోయిన రవి,పాశం రాఘవరెడ్డి, ఎల్కపల్లి స్వామి, జక్కుల శ్రీనివాస్, జనార్ధన్ రావు, రవికుమార్, వరుణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పటాన్ చెరులో భారీ మోసం

### గొలుసుకట్టు పథకం పేరుతో కోటి 60 లక్షల రూపాయలు వసూలు
### న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

**పటాన్ చెరు వార్తలు :**ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి పెడితే నెలకు 25 వేల రూపాయల చొప్పున 40 నెలల పాటు చెల్లించడంతోపాటు నూట పది గజాల స్థలం ఇస్తామంటూ వినియోగదారులను నిండా ముంచిన సంఘటన సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలో చోటు చేసుకుంది. తమకు న్యాయం చేయాలంటూ బాధితులు మీడియా ముందు వాపోయారు. బుధవారం పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు. పటాన్ చెరు పట్టణంలో గత 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న హేమకాంత్ రెడ్డి గత ఏడు సంవత్సరాలుగా వెస్టీజ్ అనే గొలుసుకట్టు సంస్థలో చేరి వందలాది మందిని సభ్యులుగా చేర్చి లక్షల రూపాయలు గడించాడు. కోట్ల రూపాయలు సంపాదిం చాలన్న దురుద్దేశంతో తనను నమ్మిన సభ్యులను మోసం చేసేందుకు కొత్త పథకాన్ని ప్రారంభించాడు. 2025లో శుభక్షేత్ర ప్రాజెక్ట్ పేరుతో తన పథకాన్ని ప్రారంభించాడు. ఐదు లక్షల




రూపాయలు పెట్టుబడి పెడితే నెలకు 25 వేల రూపాయల చొప్పున 42 నెలలు చెల్లించడంతో పాటు నారాయణఖేడ్ సమీపంలోని దామారగిద్ద గ్రామంలో 102 గజాల ప్లాటు ఇస్తానని నమ్మబలికాడు. అంతేగాక కట్టినవారు మరొకరి చేత ఐదు లక్షల రూపాయలు కట్టిస్తే 5 వేల రూపాయల చొప్పున కమిషన్ చెల్లిస్తానని నమ్మబలికారు. తమతో కలిసి పనిచేసిన వ్యక్తి కావడంతో 32 మంది బాధితులు ఒక కోటి 60 లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టారు. కొన్ని నెలలు ప్రతినెలా కమిషన్ చెల్లిస్తూ తదనంతరం సాకులు చెబుతూ తప్పించుకుంటూ తిరగడం ప్రారంభించాడు. అనుమానం వచ్చి ఇంటికి వెళ్లి నిలదీస్తే ఏకంగా మకాం మార్చేసాడు. ఇదిలా ఉండగా పటాన్ చెరుతో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 130 మంది నుండి 7 కోట్ల రూపాయలు వరకు డిపాజిట్లు సేకరించి తప్పించుకొని తిరుగుతు న్నాడని బాధితులు తెలిపారు. తమకు ఎలాగైనా న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఈ కేసుకి సింగర్ మంగ్లీకి ఎటువంటి సంబంధం లేదని,అంతా హేమకాంత్ రెడ్డి నేతృత్వంలోనే మోసం జరిగిందని వారు తెలిపారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ

**శెట్టూరు మండలం ఏప్రిల్ 15:**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో అనంతపురం జిల్లా కనేకల్ మండలం రచ్చమర్రి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి శుభ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరిగింది విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీమందకృష్ణ మాదిగ నాయకత్వంలో మహాజన సోషలిస్టు పార్టీ(ఎం ఎస్ పి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ గారు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్టాధితులుగా ఎమ్మార్ పి సీనియర్ నాయకులు పీకే గంగరాజు మాదిగ ఎం ఈ ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్నాథ్ మాదిగ ఎం ఆర్ ఎస్ పి సీనియర్ నాయకులు ఏ టి ఎల్ గోవిందు మాదిగ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రచ్చమరి గ్రామ ప్రజలు చాలా అద్భుతంగా ఆహ్వానం పలికి ఎమ్మార్‌పిఎస్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వం చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఎస్ పి సీనియర్ నాయకులు ఎర్రగుంట రామాంజనేయులు ఎమ్మార్ పి తాలూకా అధ్యక్షులు గలగల శ్రీను ఎంఎస్పి నియోజకవర్గ నాయకులు కలగోడు రాము ఎం ఆర్ ఎస్ పి నియోజకవర్గ నాయకులు సవారప్ప.. బి టి.రాజు సోషల్ మీడియా నాయకులు భీమరాజు మాదిగ ఎమ్మార్‌పిఎస్ సీనియర్ నాయకులు పి ఆర్ పెన్నప్ప మాదిగ రాయదుర్గం పట్టణ ప్రధాన కార్యదర్శి యేసుఫ్..
కళాకారులు హరికృష్ణ ఆనందు గుమ్మగట్ట మండల అధ్యక్షుడు పెన్నయ్య.. కళ్యాణదుర్గం ఎం ఎస్ పి కన్వీనర్ మందలపల్లి రాయుడు అప్పిలేపల్లి వన్నూరు స్వామి సీనియర్ నాయకులు గోవిందప్ప కొత్తూరు సురేష్ డి.హీరే హాల్ మండల నాయకులు సురేష్ గంగాధర గ్రామంలో యువకులు మహిళలు చిన్నారులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సన్‌రైజర్స్‌కు భారీ ఊరట ఆ రోజే హైదరాబాద్‌కు ప్యాట్ కమిన్స్

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మరో తీపి కబురు అందింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్, ఆస్ట్రేలియా దిగ్గజం ప్యాట్ కమిన్స్ త్వరలోనే జట్టుతో చేరబోతున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌పై ఘనవిజయంతో జోరు మీదున్న హైదరాబాద్‌కు, కమిన్స్ రాక మరిన్ని ఆశలను చిగురింపజేస్తోంది.గత కొంతకాలంగా వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్న ప్యాట్ కమిన్స్, ప్రస్తుతం ఆస్ట్రేలియాలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, బుధవారం నాడు ఆయన అక్కడ ఫిట్‌నెస్ పరీక్షకు హాజరు కానున్నాడు. ఈ పరీక్షలో విజయం సాధిస్తే, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి పొంది నేరుగా భారత్‌కు బయలుదేరతారు. అంతా సవ్యంగా జరిగితే, ఏప్రిల్ 17న కమిన్స్ హైదరాబాద్‌కు చేరుకుంటారని సమాచారం.

గత కొంతకాలంగా వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్న ప్యాట్ కమిన్స్, ప్రస్తుతం ఆస్ట్రేలియాలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, బుధవారం నాడు ఆయన అక్కడ ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నాడు. ఈ పరీక్షలో విజయం సాధిస్తే, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి పొంది నేరుగా భారత్‌కు బయలుదేరతారు. అంతా సవ్యంగా జరిగితే, ఏప్రిల్ 17న కమిన్స్ హైదరాబాద్‌కు చేరుకుంటారని సమాచారం.జరిగిన యాషెస్ సిరీస్ తర్వాత కమిన్స్ మరే పోటీ క్రికెట్ ఆడల ేదు. ఇటీవల జరిగిన 2026 టీ20 ప్రపం చకప్‌కు కూడా ఆయన దూరం కాగా, ఆస్ట్రేలి యా జట్టు గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు భారత్ వచ్చినప్పటికీ, వెన్నునొప్పి తిరగబెట్టడంతో చికిత్స నిమిత్తం మళ్ళీ స్వదేశానికి వెళ్లాల్సి



వచ్చింది. ఏప్రిల్ 2న కోల్‌కతాపై విజయం తర్వాత ఆయన జట్టును వీడి వెళ్లాడు.

గతేడాది జరిగిన యాషెస్ సిరీస్ తర్వాత కమిన్స్ మరే పోటీ క్రికెట్ ఆడలేదు. ఇటీవల జరిగిన 2026 టీ20 ప్రపంచకప్‌కు కూడా ఆయన దూరం కాగా, ఆస్ట్రేలియా జట్టు గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు భారత్ వచ్చినప్పటికీ, వెన్నునొప్పి తిరగబెట్టడంతో చికిత్స నిమిత్తం మళ్ళీ స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. ఏప్రిల్ 2న కోల్‌కతాపై విజయం తర్వాత ఆయన జట్టును వీడి వెళ్లాడు.కమిన్స్ గైర్హాజరీలో జట్టు బాధ్యతలు చేపట్టిన ఇషాన్ కిషన్ తనదైన ముద్ర వేస్తున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శన చేసింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో నూతన బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లతో చెలరేగారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

కమిన్స్ గైర్హాజరీలో జట్టు బాధ్యతలు చేపట్టిన ఇషాన్ కిషన్ తనదైన ముద్ర వేస్తున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శన చేసింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో నూతన బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లతో చెలరేగారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.ప్రస్తుతం జట్టులో యువ బౌలర్లు సత్తా చాటుతున్నప్పటికీ, కమిన్స్ వంటి అనుభవజ్ఞుడైన బౌలర్ మరియు సారథి తోడైతే సన్‌రైజర్స్ మరింత బలంగా మారుతుంది. ముఖ్యంగా డెత్ ఓవర్లలో కమిన్స్ బౌలింగ్ జట్టుకు అదనపు బలాన్ని ఇస్తుంది. కమిన్స్ తిరిగి రావడం వల్ల జట్టు కూర్పులో మార్పులు జరిగే అవకాశం ఉంది. రాబోయే కీలక మ్యాచ్‌ల్లో ఆయన అందుబాటులో ఉండటం హైదరాబాద్ గెలుపు అవకాశాలను మెరుగుపరుస్తుంది.ప్రస్తుతం జట్టులో యువ బౌలర్లు సత్తా చాటుతున్నప్పటికీ, కమిన్స్ వంటి అనుభవజ్ఞుడైన బౌలర్ మరియు సారథి తోడైతే సన్‌రైజర్స్ మరింత బలంగా మారుతుంది. ముఖ్యంగా డెత్ ఓవర్లలో కమిన్స్ బౌలింగ్ జట్టుకు అదనపు బలాన్ని ఇస్తుంది. కమిన్స్ తిరిగి రావడం వల్ల జట్టు కూర్పులో మార్పులు జరిగే అవకాశం ఉంది. రాబోయే కీలక మ్యాచ్‌ల్లో ఆయన అందుబాటులో ఉండటం హైదరాబాద్ అవకాశాలను మెరుగుపరుస్తుంది.

# మరోసారి పెరిగిన బంగారం ధరలు



బంగారం ధరలు రోజు రోజుకు మారుతున్నాయి. ఇప్పటికే దాదాపు లక్ష ఎనభై వేలకు ఎగబాకిన బంగారం ధరలు యుద్ధం నేపథ్యంలో దాదాపు 30 వేలకు పైగా దిగి వచ్చింది. దీంతో చాలా మంది బంగారం ధరలు లక్షకు చేరువ అవుతాయని అందరూ ఊహించారు. కానీ డాలర్ పుంజుకోవడంతో మళ్లీ గోల్డ్ రేట్స్ పెరగడం ప్రారంభమైంది. కాగా, ఏప్రిల్1,2026 బుధ వారం రోజున బంగారం ధరల స్వల్పంగా పెరిగింది.గుడ్ రిటర్న్స్ ప్రకారం, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. గుడ్ రిటర్న్స్ ప్రకారం, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. విజయవాడ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది.విజయవాడ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది.ఇక చెన్నై విషయానికి వస్తే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,49,130 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,49,120గా ఉంది.

ఇక చెన్నై విషయానికి వస్తే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,49,130 గా ఉంగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,49,120గా ఉంది.అద విధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,36,700 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,36,690గా ఉంది.అదే విధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,36,700 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,36,690గా ఉంది.

# లోన్‌ను ముందుగానే క్లోజ్ చేస్తే సిబిల్ స్కోర్ దెబ్బతింటుందా?





అదనపు డబ్బు లభించినప్పుడు రుణాన్ని ముందుగానే పూర్తిగా చెల్లించి ముగించాలనే ఆలోచన చాలా మందిలో ఉంటుంది. జువీ×ల భారాన్ని తగ్గించుకోవడం, వడ్డీ చెల్లింపులను ఆదా చేయడం వంటి ప్రయోజనాల దృష్ట్యా ఇది మంచి నిర్ణయంగా భావిస్తారు. అయితే ఈ ప్రక్రియను ఫోర్స్‌క్లోజర్ అని పిలుస్తారు. ఇది క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందా అనే సందేహం తరచూ వినిపిస్తుంది. నిపుణుల ప్రకారం.. సాధారణంగా రుణాన్ని గడువు కంటే ముందే చెల్లించడం వల్ల క్రెడిట్ స్కోర్ దెబ్బతినదు. రుణాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత, రుణదాతలు మీ ఖాతాను మూసివేయబడిందిగా గుర్తిస్తారు.ఇది మీరు అప్పుబాధ్యతను పూర్తిగా నిర్వర్తించినట్లు సూచిస్తుంది. ముఖ్యంగా మీరు జువీ×లను సమయానికి చెల్లించి ఉంటే, అది మీ క్రెడిట్ ప్రొఫైల్‌కు అనుకూలంగానే ఉంటుంది. క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే ప్రధాన అంశం రుణాన్ని ఎప్పుడు ముగించారన్నది కాదు, దాన్ని ఎలా నిర్వహించారన్నదే. అంటే, గతంలో చెల్లింపుల్లో ఆలస్యం లేదా డిఫాల్ట్‌లు ఉంటే, అవి మీ క్రెడిట్ రిపోర్ట్‌లో కొనసాగుతాయి. కాబట్టి ముందుగానే లోన్ క్లోజ్ చేసినా, పాత తప్పులు స్వయద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంతోౖన మార్పు ఏమిటంటే, 2026 జనవరి 1 నుంచి ఫ్లోటింగ్ రేట్ రుణాలపై ఫోర్‌క్లోజర్ లేదా ప్రీపేమెంట్ ఛార్జీలు రద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంతో రుణగ్రహీతలకు ముందుగానే లోన్ ముగించడం మరింత సులభమైంది.అధిక వడ్డీ రేటు ఉన్న రుణాల విషయంలో ఫోర్‌క్లోజర్ ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుంది. దీని ద్వారా భవిష్యత్తులో చెల్లించాల్సిన వడ్డీ తగ్గుతుంది. అంతేకాకుండా, జువీ× భారం తగ్గడం వల్ల నెలవారీ ఖర్చుల్లో సౌలభ్యం కూడా కలుగుతుంది. మొత్తం చూస్తే లోన్‌ను ముందుగానే ముగించడం సాధారణంగా సరైన ఆర్థిక నిర్ణయంగా పరిగణించబడుతుంది. క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం ఉండే అంశం రుణ చెల్లింపుల క్రమశిక్షణ మాత్రమే, గడువు ముందు క్లోజ్ చేయడం కాదు.

# టీమిండియాలోకి వైభవ్ ఎంట్రీ.. కట్‌చేస్తే




ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీని జాతీయ జట్టులోకి తీసుకోవాలని బీసీసీఐ సెలెక్టర్లు భావిస్తున్నారు. జూన్ నెలలో జరిగే ఐర్లాండ్ పర్యటన కోసం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ఎంపిక కమిటీ వైభవ్ పేరును షార్ట్‌లిస్ట్ చేసినట్లు సమాచారం. ఈ పర్యటనలో యువ ఆటగాళ్లతో కూడిన ద్వితీయ శ్రేణి జట్టును పంపాలని బోర్డు నిర్ణయించింది. వైభవ్ ఒకవేళ బరిలోకి దిగితే, అతి చిన్న వయస్సులో భారత్ తరపున ఆడిన క్రికెటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.సచిన్, షఫాలీ రికార్డులు ప్రమాదంలో..ప్రస్తుతం పురుషుల క్రికెట్‌లో సచిన్ టెండూల్కర్ 16 ఏళ్ల 205 రోజుల వయస్సులో అరంగేట్రం చేసి రికార్డులో ఉండగా, మహిళల క్రికెట్‌లో షఫాలీ వర్మ (15 ఏళ్ల 7 నెలలు) అత్యంత పిన్న వయస్కురాలిగా ఉంది. వైభవ్ వయస్సు ప్రస్తుతం కేవలం 15 ఏళ్లు మాత్రమే. దీంతో ఐర్లాండ్ సిరీస్‌లో ఇతను బరిలోకి దిగితే సచిన్ రికార్డు కనుమరుగు కావడం ఖాయం. ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ కూడా వైభవ్ ప్రతిభను కొనియాడుతూ, అతను ఈ అరుదైన రికార్డుకు అర్హుడని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.ఐపీఎల్ 2026లో విధ్వంసంఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ ఆడిన తీరు దిగ్గజాలను సైతం ఆశ్చర్యపరిచింది. బెంగళూరుపై 26 బంతుల్లో 78 పరుగులు, చెన్నైపై 17 బంతుల్లో 52 పరుగులు, ముంబైపై 14 బంతుల్లో 39 పరుగులు చేసి తన సత్తా చాటాడు. జస్ప్రీత్ బుమ్రా వంటి మేటి బౌలర్లను సైతం ఎదుర్కొంటున్న తీరు చూస్తుంటే, అతను అంతర్జాతీయ స్థాయికి సిద్ధంగా ఉన్నాడని ఇర్ఫాన్ పఠాన్, అనిల్ కుంబ్లే వంటి మాజీలు అభిప్రాయపడుతున్నారు.ఐర్లాండ్ సిరీస్ తర్వాత జింబాబ్వే పర్యటనకు కూడా వైభవ్ ఎంపికయ్యే అవకాశం ఉంది. జులైలో జరిగే ఇంగ్లాండ్ సిరీస్ నాటికి సీనియర్ ఆటగాళ్లు జట్టులోకి వచ్చే అవకాశం ఉన్నందున, ఈ లోపు యువ సంచలనాన్ని పరీక్షించాలని బోర్డు భావిస్తోంది. వైభవ్ రాకతో భారత బ్యాటింగ్ విభాగం మరింత కానుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు



ఇంట్రాడే ట్రేడింగ్ మార్కెట్‌లోకి ప్రతిరోజూ వేలాది మంది కొత్త ట్రేడర్‌లు ప్రవేశిస్తున్నారు. వీరికి ఏ స్టాక్‌లను ఎంచుకోవాలో, ఎప్పుడు ఎంటర్ అవ్వాలి, ఎప్పుడు ఎగ్జిట్ అవ్వాలి, స్టాప్ లాస్ ఎక్కడ పెట్టాలి అనే విషయాలపై స్పష్టత ఉండదు. ఈ అంశాలపై బిజినెస్ నిపుణులు కీలక సలహాలు అందించారు. కొత్త ట్రేడర్‌లు డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత సరైన మార్గదర్శకత్వం లేక గందరగోళానికి గురవుతారని, అటువంటి వారికి సరైన స్టాక్ ఎంపిక విధానం చాలా ముఖ్యమని వాళ్లు అన్నారు.ఇంట్రాడే ట్రేడింగ్‌కు స్టాక్ ఎంపికలో ప్రధాన పారామీటర్‌గా వాల్యూమ్‌ను చూడాలన్నారు. వాల్యూమ్ అంటే కొనాలన్నా, అమ్మాలన్నా సులువుగా జరిగే లిక్విడిటీ అని అర్థం. మార్కెట్ పెరిగినా, తగ్గినా వాల్యూమ్ ట్రేడ్ కావాలి. మిలియన్స్, క్రోర్స్, లక్షల సంఖ్యలో జరిగే పెద్ద వాల్యూమ్ ఉన్న కంపెనీలను ఇంట్రాడే కోసం ఎంచుకోవాలి. వాల్యూమ్ ఎక్కువగా ఉండే స్టాక్‌లను గుర్తించడానికి, బీఎస్ఈ వెబ్‌సైట్‌లోని సెన్సెక్స్ 30 కంపెనీలు, నిఫ్టీ 50 కంపెనీలను పరిశీలించాలని సిఫార్సు చేశారు. ఈ 30, 50 కంపెనీలు మార్కెట్‌లో అధిక లిక్విడిటీ, వాల్యూమ్‌ను కలిగి ఉంటాయని, ఇవి మార్కెట్ ఇంజిన్ల వంటివని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, ఇంట్రాడే ట్రేడింగ్ చేయాలనుకునే వారు ఈ కంపెనీల నుంచి స్టాక్‌లను ఎంచుకోవచ్చు.స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు. మార్కెట్ ఉదయం 9:15 గంటలకు ఓపెన్ అయినప్పటికీ, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్ ఉంటుందని తెలిపారు. బీఎస్ఈ సెన్సెక్స్‌కు వెళ్లి, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో గ్రీన్(పాజిటివ్) రంగులో ఉన్న స్టాక్‌లను గమనించాలి. ఏవైతే టాప్ గెయినర్‌లుగా ఉంటాయో వాటిని రాసుకోవాలని సూచించారు. ఉదాహరణకు, ఒకరోజు టాటా స్టీల్ 9:00 గంటలకు టాప్ గెయినర్‌గా ఉంటే, 3:30 గంటల వరకు కూడా అదే స్థానంలో ఉండే అవకాశం ఉందని ఆయన ఉదాహరించారు.9:15 తర్వాత ఈ స్క్రిప్ట్‌లను పరిశీలించడం, అలాగే రోజు చివరి వరకు వాటి కదలికలను గమనించడం ద్వారా ట్రేడర్‌లు అనుభవాన్ని పొందుతారు. ప్రీవియస్ క్లోజ్, ఓపెనింగ్ ప్రైస్, లో ప్రైస్‌లను పరిశీలించడం ద్వారా స్టాక్ కదలికలను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, టాటా స్టీల్ నిన్న రూ. 1103.50 వద్ద క్లోజ్ అయితే, ఈరోజు రూ. 1124 వద్ద ఓపెన్ అయ్యి, రూ. 1115.35 లోకి వచ్చిందని వివరించారు. ఈ కదలికలను అర్థం చేసుకోవడం ట్రేడింగ్‌కు ముఖ్యమని తెలిపారు. ఎంటర్ అవ్వడం, ఎగ్జిట్ అవ్వడం, స్టాప్ లాస్ పెట్టడం వంటివి ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సులువుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద, అధిక వాల్యూమ్ ఉన్న, ప్రముఖ కంపెనీల స్టాక్‌లను పరిశీలించడం, ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో వాటి పనితీరును గమనించడం ద్వారా బిగినర్‌లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో విజయవంతంగా స్టాక్‌లను ఎంచుకోవచ్చని తెలిపారు.

# నూర్ అహ్మద్ స్పిన్ మాయాజాలం..



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో అఫ్ఘానిస్థాన్ స్పిన్ సెన్సేషన్ నూర్ అహ్మద్ (చీ) శివతాండవం చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) తరఫున ఆడుతున్న ఈ యువ స్పిన్నర్, కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) బ్యాటర్లను తన గింగిరాలు తిరిగే బంతులతో ఉక్కిరిబిక్కిరి చేశాడు. కేవలం 7 బంతుల వ్యవధిలో 3 కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్ స్వరూపాన్ని పూర్తిగా మార్చేశాడు. నూర్ ధాటికి కేకేఆర్ టాప్ ఆర్డర్ కుప్పకూలిపోయింది.కోల్‌కతా నైట్ రైడర్స్ ఇన్నింగ్స్ 11వ ఓవర్ వరకు సాఫీగానే సాగింది. కానీ నూర్ అహ్మద్ బంతిని చేతబట్టాక సీన్ మొత్తం మారిపోయింది. మొదట కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానేను తన ఫ్లైట్ బంతితో ఊరించాడు. భారీ షాట్‌కు ప్రయత్నించిన రహానే, రుతురాజ్ గైక్వాడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ మరుసటి బంతికే డేంజరస్ బ్యాటర్ కామెరాన్ గ్రీన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఇక 13వ ఓవర్లో సిక్సర్ల కింగ్ రింకూ సింగ్ కూడా నూర్ చేతికి దొరికిపోయాడు. ఇలా కేవలం 7 బంతుల్లోనే ముగ్గురు కీలక ఆటగాళ్లను పెవిలియన్ పంపి మ్యాచ్‌ను సీఎస్‌కే వైపు తిప్పాడు.నూర్ అహ్మద్ నయా రికార్డ్‌ఈ మ్యాచ్‌లో 3 వికెట్లు పడగొట్టడం ద్వారా నూర్ అహ్మద్ ఐపీఎల్‌లో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. లీగ్‌లో 50 వికెట్ల మార్కును అతను అందుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అతి తక్కువ మ్యాచ్‌ల్లో (42 మ్యాచ్‌లు) 50 వికెట్లు తీసిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా నూర్ అహ్మద్ రికార్డు సృష్టించాడు. ఓవరాల్‌గా సునీల్ నరైన్ (32 మ్యాచ్‌లు), అమిత్ మిశ్రా (37 మ్యాచ్‌లు) అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, లెఫ్ట్ ఆర్మ్ విభాగంలోఇప్పుడు అగ్రస్థానానికి చేరుకున్నాడు.

# పూరి జగన్నాథ్ పరిచయం.. నా లైఫ్‌కు టర్నింగ్ పాయింట్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో సంగీత దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు రఘు కుంచె. కానీ చాలా కాలంగా ఇండస్ట్రీలో ఆయన సైలెంట్ అయిన సంగతి తెలిసిందే. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు మారిన తర్వాత కూడా సంగీత పరిశ్రమ మాత్రం చెన్నై కేంద్రంగానే కొనసాగిందని రఘు కుంచె తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. చెన్నైలో అవకాశాల కోసం వెళ్లాల్సి రావడం, స్థానిక కళాకారులకు తక్కువ ప్రాధాన్యత లభించడం వంటి సవాళ్లను ఆయన వివరించారు. ఈ పరిస్థితుల్లో జెమినీ టెలివిజన్ ప్రారంభం ఆయనకు కొత్త ద్వారాలు తెరిచింది. జీకే మోహన్ పరిచయంతో "యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికి యాంకర్‌గా మారిన రఘు, దాదాపు పదేళ్ల పాటు మంచి పేరు సంపాదించుకున్నారు. ఆ సమయంలో ఎక్కువ మంది మహిళా యాంకర్లు ఉండగా, రఘు ఒక మేల్ యాంకర్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు. కెమెరామెన్ సుధాకర్, మధు పర్చా, శ్రీధర్ వంటి సాంకేతిక నిపుణుల సహకారంతో ఆయన ఇమేజ్ మరింత పెరిగిందని చెప్పారు."యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికే సంగీత దర్శకుడిగా తన మొదటి పాటను కంపోజ్ చేసిన రఘు, దానిని చంద్రబోస్ గారు రచించారని తెలిపారు. "క్షేమమా స్నేహం" పల్లవితో సాగే ఆ పాట అప్పట్లో ఎంతో మందిని అలరించిందని, ఇప్పటికీ చాలా మంది ఆ పాటను గుర్తుంచుకోవడం తన కెరీర్‌కు ఎంతో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు.

# బాబోయ్.. నెట్టింట గత్తరలేపుతున్న యాంకరమ్మ



స్రవంతి చొక్కారపు గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ప్రస్తుతం తెలుగు ప్రజలకు ఆమె యాంకర్ గా సుపరిచితమే. బిగ్ బాస్ షో ద్వారా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన స్రవంతి.. ప్రస్తుతం యాంకర్ గా, నటిగా బిజీగా ఉంటున్నారు. ఇప్పుడిప్పుడే సినిమాల్లో అవకాశాలు అందుకుంటూ వెండితెరపై సందడి చేస్తున్నారు.స్రవంతి కెరీర్ ప్రారంభంలో రాజశేఖర్ నటించిన 'మహంకాళి' వంటి చిత్రాల్లో చిన్న పాత్రలు పోషించారు. అయితే, వివాహం తర్వాత ఆమె ఇండస్ట్రీకి దూరమయ్యారు. కానీ జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో, ఆమె ఒక జ్యూయెలరీ షాపులో సేల్స్ గర్ల్ గా కూడా పని చేశారు.స్రవంతి కెరీర్ ప్రారంభంలో రాజశేఖర్ నటించిన 'మహంకాళి' వంటి చిత్రాల్లో చిన్న పాత్రలు పోషించారు. అయితే, వివాహం తర్వాత ఆమె ఇండస్ట్రీకి దూరమయ్యారు. కానీ జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో, ఆమె ఒక జ్యూయెలరీ షాపులో సేల్స్ గర్ల్ గా కూడా పని చేశారు.గంటల కొద్దీ నిలబడటం కష్టమైనప్పటికీ కుటుంబం కోసం ఆ పనిని కొనసాగించారు. ఆర్థిక పరిస్థితులే ఆమెను తిరిగి ఇండస్ట్రీ వైపు నడిపించాయి. ఈసారి నటిగా కాకుండా యాంకర్ గా తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. తన వాక్చాతుర్యంతో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.గంటల కొద్దీ నిలబడటం కష్టమైనప్పటికీ కుటుంబం కోసం ఆ పనిని కొనసాగించారు. ఆర్థిక పరిస్థితులే ఆమెను తిరిగి ఇండస్ట్రీ వైపు నడిపించాయి. ఈసారి నటిగా కాకుండా యాంకర్ గా తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. తన వాక్చాతుర్యంతో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.ముఖ్యంగా తెలుగు రియాలిటీ షో 'బిగ్ బాస్' లో రెండుసార్లు పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ సినిమా వేడుక జరిగినా స్రవంతి ఉండాల్సిందే అన్నంతగా ఆమె బిజీ అయిపోయారు. కేవలం యాంకరింగ్ కే పరిమితం కాకుండా, స్రవంతి ఇప్పుడు నటిగా కూడా రాణిస్తున్నారు.



# ఈ సినిమా చూస్తున్నంతా సేపు చాలా బాగా ఎంజాయ్ చేశా..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ సినిమా పెద్ది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తోన్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతిబాబు, సాయి కుమార్, దివ్యేందు త్రిపాఠి, సత్య తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ ఆర్ రెహమాన్ ఈ మూవీకి స్వరాలు సమకూరుస్తున్నారు. ఇప్పటికే దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మెగా మూవీ ఈనెల 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో ఈ సినిమా రిలీజ్ పనుల్లో బిజీ బిజీగా ఉంటున్నాడు చరణ్. అయితే ఇంత బిజీ టైమ్ లోనూ అడివి శేష్ డెకాయిట్ సినిమాను చూశాడీ మెగా హీరో. అనంతరం నిమాపై తన అభిప్రాయలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు.'ఇప్పుడే డెకాయిట్ సినిమా చూశాను ఈ సినిమా చూస్తూ చాలా బాగా ఎంజాయ్ చేశాను. హరి పాత్రలో శేష్ తన నటనతో మరో లెవెల్ కి తీసుకెళ్లారు. శేష్ నటన చాలా కాలం పాటు గుర్తుండిపోతుంది. మృణాళ్ ఠాకూర్ తన పాత్రకు ప్రాణం పోశారు. ఈ సినిమాకు ఆమె నటనే ఒక పెద్ద అసెట్. వీరే కాకుండా ఈ సినిమాలో కీలక పాత్రలో నటించిన ఇతర నటీనటులు కూడా అద్భుతమైన నటనను కనబరిచారు. సుప్రియ యార్లగడ్డ అన్నపూర్ణ స్టూడియోస్ ఈ కథను నమ్మి ఎక్కడ రాజీ పడకుండా నిర్మించారు. హైటెక్నికల్ వాల్యూస్ తో సినిమాను ప్రజెంట్ చేసిన విధానం చాలా అద్భుతంగా ఉంది. చిత్ర బృందం మొత్తానికి అభినందనలు' అనంతరం నిమాపై తన అభిప్రాయలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు.'ఇప్పుడే డెకాయిట్ సినిమా చూశాను ఈ సినిమా చూస్తూ చాలా బాగా ఎంజాయ్ చేశాను. హరి పాత్రలో శేష్ తన నటనతో మరో లెవెల్ కి తీసుకెళ్లారు. శేష్ నటన చాలా కాలం పాటు గుర్తుండిపోతుంది. మృణాళ్ ఠాకూర్ తన పాత్రకు ప్రాణం పోశారు. ఈ సినిమాకు ఆమె నటనే ఒక పెద్ద అసెట్. వీరే కాకుండా ఈ సినిమాలో కీలక పాత్రలో నటించిన ఇతర నటీనటులు కూడా అద్భుతమైన నటనను కనబరిచారు. సుప్రియ యార్లగడ్డ అన్నపూర్ణ స్టూడియోస్ ఈ కథను నమ్మి ఎక్కడంటూ రాసుకొచ్చారు రామ్ చరణ్. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట బాగా వైరల్ అవుతుంది.షానియల్ డియో తెరకెక్కించిన డెకాయిట్ సినిమాలో అడివి శేష్, మృణాళ్ జంటగా నటించారు. ఏప్రిల్ 10న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళు తోంది. ఇప్పటికే న్యాచురల్ స్టార్ నాని, నాగ్ అశ్విన్, లేటెస్ట్ గా రామ్ చరణ్ తదితర సినీ ప్రముఖులు ఈ సినిమాను చూసి ప్రశంసలు కురిపించారు.



బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ క్రేజ్ గురించి తెలిసిందే. హిందీలో తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసిన ఈ అమ్మడు.. గంగుబాయి కతియవాడి వంటి సినిమాతో జాతీయ అవార్డ్ అందుకుంది. గ్లామరస్ కథానాయికగా.. ఇటు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోనూ మెప్పించింది. ఇదివరకే తెలుగులో ఓ సినిమాలో కనిపించి దక్షిణాది సినీ ప్రియుల హృదయాలు గెలుచుకుంది అలియా.తాజాగా ఈ అమ్మడు మరోసారి తెలుగు తెరపై సందడి చేయనుందని టాక్. రాబోయే పాన్ ఇండియా తెలుగు చిత్రంలో ఓ కీలకపాత్రలో ఈ ముద్దుగుమ్మ కనిపించనుందని టాక్. ఆ సినిమాలో ఒక ముఖ్య పాత్ర కోసం అలియా పేరును పరిశీలిస్తున్నారట మేకర్స్. ఇది ఖరారైతే మరోసారి తెలుగు సినీప్రియులను ఈ అమ్మడు అలరించడం ఖాయమని తెలుస్తోంది. తాజాగా ఈ అమ్మడు మరోసారి తెలుగు తెరపై సందడి చేయనుందని టాక్. రాబోయే పాన్ ఇండియా తెలుగు చిత్రంలో ఓ కీలకపాత్రలో ఈ ముద్దుగుమ్మ కనిపించనుందని టాక్. ఆ సినిమాలో ఒక ముఖ్య పాత్ర కోసం అలియా పేరును పరిశీలిస్తున్నారట మేకర్స్. ఇది ఖరారైతే మరోసారి తెలుగు సినీప్రియులను ఈ అమ్మడు అలరించడం ఖాయమని తెలుస్తోంది.ఇప్పటికే ఆ ప్రాజెక్ట్ పై దేశవ్యాప్తంగా విపరతీమైన బజ్ నెలకొంది. ఎప్పుడెప్పుడు ఆ సినిమా విడుదలవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అడియన్స్. ఈ క్రమంలోనే మోస్ట్ అవైటెడ్ చిత్రంలో ఇప్పుడు అలియా సైతం భాగమవుతుందనే టాక్ వినిపించడంతో ఆ ప్రాజెక్ట్ పై మరింత హైప్ ఏర్పడింది. ఇంతకీ ఆ ప్రాజెక్ట్ ఏంటీ.? అనే విషయాలు తెలుసుకుందామా. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్ పై దేశవ్యాప్తంగా విపరతీమైన బజ్ నెలకొంది. ఎప్పుడెప్పుడు ఆ సినిమా విడుదలవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అడియన్స్. ఈ క్రమంలోనే మోస్ట్ అవైటెడ్ చిత్రంలో ఇప్పుడు అలియా సైతం భాగమవుతుందనే టాక్ వినిపించడంతో ఆ ప్రాజెక్ట్ పై మరింత హైప్ ఏర్పడింది. ఇంతకీ ఆ ప్రాజెక్ట్ ఏంటీ.? అనే విషయాలు తెలుసుకుందామా.ఎన్టీఆర్ హీరోగా డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న లేటేస్ట్ చిత్రం డ్రాగన్ (ప్రచారంలో ఉన్న పేరు).

# ఆ టాలీవుడ్ స్టార్ హీరోతో అలియా భట్

అలియా భట్

# ఇండస్ట్రీని ఏలిన స్టార్ హీరో అతడు.. ఫెయిల్ కావడానికి కారణం ఇదే..



టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడు, నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు మురళి మోహన్. అలాగే రియల్టర్, రాజకీయ నాయకుడిగా పలు రంగాలలో అపారమైన విజయాన్ని సాధించారు. తెలుగు సినీ పరిశ్రమలో తన సుదీర్ఘ ప్రస్థానం, విజయ రహస్యాలు, ఇతర నటులు ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. సినీ రంగంలో ఆర్థిక క్రమశిక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ వంటి దిగ్గజాల కాలం నుంచి నేటి వరకు పరిశ్రమలో ఎంతోమంది విజయం సాధించారని, అయితే హరనాథ్, రాజబాబు వంటి కొందరు నటులు వ్యక్తిగత నిర్ణయాలు, ఆర్థిక నిర్వహణ లోపాలతో ఇబ్బందుల పాలయ్యారని మురళీ మోహన్ గుర్తుచేసుకున్నారు. "ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదు" అనేది ఈ అనుభవాల నుండి తాను నేర్చుకున్నానని తెలిపారు. గత తరంలో జరిగిన పొరపాట్లను నేర్చుకుని, తర్వాతి తరం హీరోలు ఆర్థికంగా ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారని, సంపాదించిన డబ్బును ఎలా పెట్టుబడి పెట్టాలో, ఎలా సురక్షితంగా ఉండాలో వారికి తెలుసని ఆయన పేర్కొన్నారు.

# జబర్దస్త్ మానేయడానికి అసలు కారణం ఇదే.



ప్రముఖ కమెడియన్ గెటప్ శ్రీను తన కెరీర్, "జబర్దస్త్" నుండి సినిమాలకు మారిన అనుభవాలు, మల్లెమాల సంస్థ పట్ల తన అపారమైన కృతజ్ఞతను ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తొలుత సినిమాల్లోకి రావాలని ప్రయత్నించినా, చిన్న వయస్సు కారణంగా అవకాశాలు దక్కలేదని, ఆర్థిక ఇబ్బందులతో వెనక్కి వెళ్లాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. అనంతరం మల్లెమాల సంస్థ తన జీవితానికి "రెండవ జన్మస్థలం" అయ్యిందని, అది తనకు లైఫ్, ఇల్లు, కార్, ఆర్థిక స్థిరత్వాన్ని ఇచ్చిందని శ్రీను కృతజ్ఞతగా గుర్తుచేసుకున్నారు. "ఇంత ఇస్తున్నప్పుడు మనం కూడా తిరిగి ఇవ్వాలి" అనే బాధ్యతతో అక్కడ కొనసాగానని తెలిపారు. అయితే, "రంగస్థలం" వంటి సినిమాలు చేస్తున్నప్పటికీ, టీవీ షెడ్యూల్స్ కారణంగా సినీ దర్శకులు తనకు డేట్లు ఇవ్వడానికి వెనకాడారని, "నాన్నకు ప్రేమతో" వంటి పలు మంచి సినిమా అవకాశాలు కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. దర్శకులు "టీవీలో బిజీగా ఉన్నావు కదా, డేట్లు సమస్య అవుతాయని" చెప్పేవారని ఆయన పేర్కొన్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567